# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






సంపుటి:01 సంచిక:25 మంగళవారం డిసెంబర్ 03, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# రాజుగారి పాలెంలో రాసలీలమేమిటో...



(కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి,కల్చరల్)
తానొక పేద్ద మనిషి. తాను తలుచుకుంటే తలకిందులుగా చేస్తాడంటా.. తానొక్కడి దగ్గరే తరగని ఆభరణాలు కుప్పలు కుప్పలుగా ఉన్నాయట.. ఇక నోట్ల కట్టలు అయితే లెక్కించడానికి లేటెస్ట్ మిషన్ లు కూడా సరిపోవంటా.ఇక తనతో పెట్టుకుంటే తిప్పలు తప్పవంట. తాను చెప్పిందే వేదమట.తప్పుడు కూతలు కూసి కుటుంబాలలో చిచ్చు పెట్టి కన్నీరు కార్చినట్లు నటించి కుటుంబం లో అన్ని కుట్రలు చేయడం ఆనవాయితి అయితే ఆ బండారం బైట పడితే బోలెడు డబ్బులు ఉంది కాబట్టి బూడిద చేయడం కొత్తేమి కాదట. అంటే అతగాడి ఆటలకు అన్ని ఓకే అని చెబితే ఆహా ఎంత మంచి వారని ముంచే బుద్ది పెట్టుకుని మాటలు చెప్పడం లేదంటే మూటల కోసం ఉన్నారని అవి ఇవ్వక పోతే ఇలా అని మోసపు మాటలు చెప్పి ఈ మాయ ప్రపంచంలో సాటి మనుస్యుల పై మచ్చ వేయడం ఆ మహానీయునికే దక్కుతుంది.

ఈ చరిత్ర కళారంగలో కొందరికే తెలుసు అనుకుంటా.పాటల మాటున పుస్తకావిష్కరణ జరిగిందని పుస్తులు తెంచే పెద్ద పెద్ద నిందలు తానే వేసి అది నిజం కాదని తెలిసి తన్నులు తప్పవని ఏదో కొండూరు వెళ్లి ఏకంగా బ్రతిమాలుకుని ఏమి అనలేదని అలా సర్దుబాటు చేసుకుని షికారు వెళితే ఇక రానని ఏ కారుకు వెళ్లకుండా ఇక్కడే షికారు కొడుతూ ప్రమాదాన్నీ కూడా పరిహాసంగా చేసి పాడు మాటలు మాట్లాడితే పట్టించుకునే వారు లేక పోవడంతోనే ఇంకెన్ని పాడు మాటలు మాట్లాడిన పబ్బం గడుపుతున్నారు.ఇక తానొక అపర గాయకుడని తనకు తానే స్వయం ప్రకటితం చేసుకుని పైసలున్నాయని పొగరతో అమ్మవారి పేరు చెబుతూ అన్ని అబద్ధాలు పలుకుతూ అవతలి వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని అనేక కార్యక్రమాలు చేస్తుంటే అడిగే నాథుడు లేడన్న తీరుతో అవాక్కుల చవాక్కు లు పేలుతుంటే ఆహా ఓహో అని అంటుంటే ఆయన గారి లీలలు అదృశ్యం అవుతాయని అనుకుంటున్నారు.ఈ మహాగాయకుడు అమ్మవారి పేరుతో చేసేవి అన్ని ఇన్ని కాదట.

మిగతా 2లో

-గన్నవరం లో ఉంగరాల గోలేమిటో..
-ప్రాణం బాగోలేదంటే పాములు వస్తాయా...
-అర్ధరాత్రి పూజల్లో ఏమి కనిపిస్తుంది..
-రామన్నపాలెం లో రాక్షస క్రీడలేమిటో..
-ఆ గెస్ట్ హౌస్ లో ఏం జరుగుతోంది..
-ఆ గెస్ట్ హౌస్ లో అయితేనే స్వరాలు పలుకుతాయ..
-రాజుగారి పాలెం గెస్ట్ హౌస్ లో వినిపించేది
-స్వరాల..సరదాల గోల..

-పలికించేది ఎవడు...పులకించేది ఎవడు..
-నాడు కూసింది ఏమిటీ...
నేడు చేతులు వేసేది ...?
-ఆశీర్వాదం అంటే ఏమిటో మరి...?
-ఆశీర్వాదం ఎవరు ఎక్కడ ఇవ్వాలి..
-ఇతగాడు అమ్మవారి ఉపాసకుడంటా..
-అమ్మవారి ఉపాసకుడైతే ఈ ఆ పనులేల..
-నచ్చలేదంటూ నకిలీ కథలు...నచ్చిందంటూ కపట వేషాలు..

-నచ్చడం నచ్చకపోవడం అంతా నటనే..
-ఎందుకింత ఉసరవెల్లి రంగులు..
-రంగు రాళ్లు వేసుకున్నంత మాత్రాన రంగులు మారిస్తే..
-ఇంకెంత మందిని ముంచాలో మరి..
-ఈ మాయ ప్రపంచంలో ఇంకెన్ని మాయలు చూడాలో
-ఏమిటీ మాయలోడి ముష్టి వేషాలు...

## ఆపదలో ఆదుకుంటాననడం..



ఆపై ఆస్తులు రాయించుకునేదేవరు..
ఫోన్ తీయలేదని పాయిజన్ బాటిల్ పంపింది..?
పాడితే నాతోనే పాడాలి లేదంటే...?
కారు కొనిపెడతా...దత్తత తీసికుంటా...ఆపై...?
ఆ పది పాటల వెనుక ఉన్న అంతర్యమేమిటీ...?
పైకి బిడ్డలు ...లోన గడ్డలా ...?
మాయ లోడి మాటల వెనుక ఉన్న వారెవరు...?
ఈ మయాలోడి వెంట తిరుగుతున్న తమ్ముడి పాత్రేమిటీ...

త్వరలో మీ ప్రజాభూమి లో



2

## ఫ్లోర్ లీడర్లతో లోక్ సభ స్పీకర్ సమావేశం

పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిష్టంభన
ఫ్లోర్ లీడర్లతో చర్చించిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా
అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

# కఠిన నిర్ణయాలు తీసుకోవాలి

చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటి .. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చ



2



2

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే పీడీ యాక్ట్ : మంత్రి నాదెండ్ల

## రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్ ల కీలక భేటీ

2




## సీఎంగా తొలిసారి 'గజ్వేల్'లో రేవంత్ రెడ్డి పర్యటన... కోకాకోలా ప్లాంట్ ప్రారంభం



2


## పాస్ పోర్ట్ పోయినది

అంబటి సన్యాసమ్మD/o కన్నూరి సింహాద్రి, (గ్రామం)బుట్టాయగూడెం, అను నా యొక్క పాస్ పోర్ట్ నంబర్ ఎం. 8079223. ఈ పాస్ పోర్టును బుట్టాయగూడెం నుండి ఏలూరు మోటార్ సైకిల్ పై వెళుతుండగా పోయినది.

ఎవరికైనా దొరికితే ఈ క్రింది ఫోన్ నెంబర్ **9553152274** కు తెలియజేయగలరు.

పాస్ పోర్ట్ దొరికినట్లు సమాచారం అందించిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

## స్టెల్లాను తనిఖీ చేసిన పవన్ కల్యాణ్ కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలేశారు?: పేర్ని నాని

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కాకినాడ పోర్ట్ నుంచి పెద్ద ఎత్తున బియ్యం అక్రమంగా తరలిపోతోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డ సంగతి తెలిసిందే. పవన్ కాకినాడ పర్యటన గురించి వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పందిస్తూ... స్టెల్లా షిప్ ను తనిఖీ చేసిన పవన్ కల్యాణ్ కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థికమంత్రి వియ్యంకుడు ఆ షిప్ లో బియ్యం తరలిస్తున్నారనే సమాచారం ఉందని చెప్పారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లేందుకు అనుమతించలేదని పవన్ చెపుతున్నారని... అక్కడే ఉన్న అధికారులు కాకుండా ఇంకెవరు అనుమతి ఇవ్వాలని ప్రశ్నించారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లవద్దని పవన్ కు చంద్రబాబు చెప్పారా? అని అడిగారు. కాకినాడ పోర్ట్ యజమాని రాష్ట్ర ప్రభుత్వమని... అయినప్పటికీ అరబిందో కంపెనీ ప్రస్తావన ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. తన ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం సమాధానాలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు.

# రాజుగారి పాలెంలో రాసలీలమేమిటో..

మొదటిపేజీ తరువాయి

అయ్యా నా ప్రాణం బాగోలేదంటే అవునా అర్ధరాత్రి పూజలో పాములు కనిపించాయి అవి పోవాలంటే అమ్మ పూజ అది కూడా అర్ధరాత్రి పూజా చేయాలని అందుకు అరవై వేలు ఖర్చు అవుతుందని ఎదుటి వారి ఆశను క్యాష్ చేసుకుని అలంకారముతో అహంకార పనులు చేస్తుంటే అన్ని ఆ సర్వేశ్వరుడు చూసుకుంటారు లే అని ఆవేదన చెందుతున్నారు అన్ని తెలిసీనవారు. ఈ మహాగాయకుడు తన స్వరాలు సరిగా సాధన చేయాలంటే సరియైన స్థలం ఉంటే తప్ప కుదరదని అందుకు రాజుగారిపాలేం లో అయితే సరిగ్గా ఉంటుందని సొల్లు కబుర్లు చెబుతాడట.అక్కడ స్వరాలు పలుకుతాయ లేక సరసాలు పలుకుతాయ అన్నది ఆ సర్వేశ్వరుడుకెరుక.అక్కడ స్వరాలు పలికించేది ఎవరు పలికేది ఎవరు అన్నది డాలర్ల ప్రశ్న. ఇక పాటలు విషయానికి వస్తే పాటలు పాడచ్చు. పాట పాడటం ఎవరూ తప్పు బట్టరు. కానీ ఆ పాటల విషయంలో లేని పోనీ మాటలు అని మళ్ళీ నెత్తిన చేతులు బెడుతూ ఉంటే ఆనాడు అన్న మాటలు ఏమయ్యాయి ఈనాడు ఇలా అంటుంటే ఈ మాయగాడి ముష్టి చేష్టలు చూసి ఈ మాయ ప్రపంచంలో మగువల పరిస్థితి ఎలా అన్నది అవగతం చేసుకుంటే ఆహా ఈ ఊసరవెల్లి వేశాలు ఇంకెన్నాల్లో అని ఆచర్యపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఊసరవెల్లి రంగుల కంటే ఉంగరాల రంగులు ఎక్కువ మారుతుంటే ఇలాంటి మాయగాళ్ల కే మంచి రోజులు ఇంకా ఉన్నాయా అన్నది అర్థంకాని పరిస్థితి. ఈ మానవ సమాజంలో మనుషుల జీవితాలను మటుమాయం చేసే ముష్టి పనులు చేసే వారికే ఈ మాయ ప్రపంచం వంగి వంగి దండాలు పెడుతుంది కాబోలు. కానీ "The karma ever behind"అనేది ఎన్నటికీ మరవకూడదన్నది మునుపటి చరిత్రలు ఎన్నో చెబుతున్నాయి.ఇవన్నీ ఒక విధమైతే అన్నిటికీ డబ్బుతో ముడి పెట్టి గబ్బు మాటలు మాట్లాడుతూ ఉంటే ఆ అమ్మలగన్న అమ్మ అన్ని గమనిస్తూనే యూ ఉంటుందని అంటున్నారు అమ్మవారి ఉపాసకులు.

# కఠిన నిర్ణయాలు తీసుకోవాలి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, కాకినాడ సీపోర్టు యాజమాన్యాన్ని అరబిందో కోసం బెదిరించి 41.12 శాతం వాటా రాయించుకున్న అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గత మూడేళ్లలో ఒక్క కాకినాడ పోర్టు నుంచే 48 వేల 537 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం ఎగుమతి కావడం బియ్యం మాఫియా విపరీతధోరణికి నిదర్శనంగా పేర్కొన్నారు. రేషన్ మాఫియాకు కళ్లెం వేసే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణకు ఆదేశించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో బియ్యం మాఫియా చెలరేగిపోయిందని, దేశ భద్రతకు సైతం ప్రమాదం తీసుకొచ్చేలా ఈ స్మగ్లింగ్ సాగిందని వివరించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో భోజన సమయంలో సుమారు రెండు గంటల పాటు పవన్ భేటీ అయ్యారు. కాకి నాడ అడ్డాగా విదేశాలకు బియ్యం అక్రమ రవాణా అంశంపై ప్రధానంగా చర్చించారు.గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదని, తన పర్యటన సమయంలోనూ ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ఇప్పటికీ కొందరు అధికారుల తీరు సరిగా లేదని పేర్కొనట్లు సమాచారం. ఆఫ్రికా దేశాలకు బియ్యం ఎగుమతులు చేసి కోట్లు కూడబెడుతున్నారని, రాష్ట్రంలో ఏ పోర్టులో జరగని విధంగా కాకినాడ పోర్టులోనే గత ప్రభుత్వ హయాంలో బియ్యం ఎగుమతి జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ ద్వారా వాస్తవాలు బయటకు తీసుకురావాల్సి ఉందని పవన్ అభిప్రాయపడినట్లు సమాచారం.ఖాళీ ఏర్పడిన మూడు రాజ్యసభ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపైనా పవన్ కల్యాణ్ తన అభిప్రాయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అభ్యర్థుల విషయంలో పలు పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, ఎవరిని నిలబెడుతోందనేది ఇంకా అధికారికంగా కూటమి నేతలు ఎవరూ ప్రకటించలేదు. మూడు స్థానాల నుంచి ఒక్కో పార్టీ తరఫున ఒక్కొక్కరు పోటీలో ఉంటారా? రెండు చోట్ల టీడీపీ, ఒక చోట బీజేపీ అభ్యర్థి నిలుస్తారా? అనేది ఇంకా అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.నాలుగో విడత నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో జనసేన తరఫున ప్రతిపాదిత పేర్ల గురించి పవన్ కల్యాణ్ చర్చించినట్లు తెలిసింది. సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతోన్న వ్యక్తిత్వ హననం, దుష్ప్రచారాల విషయంలో కొంత వరకు నియంత్రణ వస్తున్నా, ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని పవన్ సూచించినట్లు తెలిసింది. ఇటీవల చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు చనిపోయినందున ముఖ్యమంత్రిని ఈ భేటీలో పరామర్శించినట్లు తెలిసింది.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే పీడీ యాక్ట్ : మంత్రి నాదెండ్ల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులకు కేంద్రంగా మారిన కాకినాడ పోర్టుతో పాటు అందులో తాజాగా పట్టుబడిన విదేశీ నౌక స్టెల్లా ఎల్ 1 జప్తుపై ఇవాళ మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. ముఖ్యంగా ఏపీలో పోర్టుల నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని వారు నిర్ణయించారు. దీంతో పాటు పవన్ కళ్యాణ్ టూర్ లో పరిశీలించిన విదేశీ నౌకతో పాటు కాకినాడ పోర్టుపై పలు నిర్ణయాలు తీసుకున్నారు.సచివాలయంలో పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంత్రులు అచ్చెన్నాయుడు, సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టు వ్యవహారంపై చర్చించారు. మంత్రుల సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ నియమించాలని నిర్ణయం తీసుకున్నారు.కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థ బలోపేతం చేయాలని కూడా మంత్రులు నిర్ణయించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని మంత్రుల భేటీలో నిర్ణయించారు. అలాగే పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే ఇక కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపనున్నారు. కాకినాడ పోర్టుకు వెళ్లే లారీల నుంచి అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు ఉండేలా ఆదేశాలు ఇవ్వబోతున్నారు. అలాగే కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌక జప్తుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.



## ఇది జాతీయస్థాయి కుంభకోణం

### కాకినాడ పోర్టులో భారీగా రేషన్ బియ్యం పట్టివేతపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కాకినాడ పోర్టులో భారీగా రేషన్ బియ్యం పట్టివేతపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. ఇటు చంద్రబాబు ప్రభుత్వాన్ని, అటు గత వైసీపీ సర్కార్ ను టార్గెట్ చేసి తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఇది జాతీయస్థాయి కుంభకోణం అని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణమ్మ. ధాన్యాగారానికి భాండాగారం అంటూ పేర్కొన్న షర్మిల ప్రపంచానికి అన్నం పెట్టే మన రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారని నిప్పులు చెరిగారు.ఆరుగాలం కష్టించి పడించే రైతుకు దక్కేది కన్నీళ్లు అయితే... బియ్యం అక్రమార్కులకు దక్కుతున్నవి కాసులని, ఇది మన రాష్ట్ర దుస్థితి అని షర్మిల పేర్కొన్నారు. రాష్ట్రంలో పీడీఎస్ రైస్ విదేశాలకు తరలించడం పెద్ద మాఫియా అని పేర్కొన్న వైఎస్ షర్మిల పేదల పొట్టకొట్టి 48 వేల కోట్ల రూపాయల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేసిన దోపిడీ ఇది అని అభివర్ణించారు.తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు.. రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందని ఆమె ఆరోపించారు. క్రింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్ళుమూసుకుందని వైఎస్ షర్మిల అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇక ఇదే సమయంలో గత జగన్ సర్కార్ ను కూడా షర్మిల టార్గెట్ చేశారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలో రేషన్ రైస్ మాఫియా రెచ్చిపోతుందన్నారు. మూడేళ్ళలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయ్యిందంటే మన చెక్ పోస్టుల పని తీరు ఏంటో అంచనా వేయొచ్చునన్నారు. ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చునని షర్మిల పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని పేర్కొన్న షర్మిల పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేశారు. అక్రమ బియ్యాన్ని పట్టేందుకు మీరు బోట్లు వేసుకొని వెళ్లి సముద్రంలో హడావిడి చేయడం కాదు. నిజాలు నిగ్గు తేల్చండి అంటూ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా పోర్టు దాకా ఎలా చేరుతుంది ? చెప్పాలని ప్రశ్నించారు.మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు ? దీని వెనకున్న బియ్యం దొంగలెవరు ? అంటూ గట్టిగా నిలదీశారు. రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు ? లెక్క తీయాలన్నారు. అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా ? తీగ లాగితే వెనకున్న డొంక ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఇందులో మిల్లర్ల చేతివాటం ఉందా ? రేషన్ డీలర్ల మాయాజాలం ఉందా చెప్పాలన్నారు. నిత్యం తనిఖీల సంగతి ఏంటి ? నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు . ఈ జాతీయ స్థాయి కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ CBIతో విచారణ జరిపించాలన్నారు.



## ఫ్లోర్ లీడర్లతో లోక్ సభ స్పీకర్ సమావేశం

న్యూఢిల్లీ:పార్లమెంటు కార్యకలాపాల్లో ప్రతిష్టంభన ఏర్పడడం పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా నేడు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించారు. టీడీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, కాంగ్రెస్ నుంచి గౌరవ్ గోగోయ్, డీఎంకే నుంచి టీఆర్ బాలు, ఎన్సీపీ నుంచి సుప్రియా సూలే, సమాజ్ వాదీ పార్టీ నుంచి ధర్మేంద్ర యాదవ్, జేడీయూ నుంచి దిలేశ్వర్ కమాయిత్, ఆర్జేడీ నుంచి అభయ్ కుష్వాహా, తృణమూల్ నుంచి కల్యాణ్ బెనర్జీ, శివసేన (ఉద్ధవ్ థాకరే) నుంచి అర్విండ్ సామంత్, సీపీఐ (ఎం) నుంచి కె.రాధాకృష్ణన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని... రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా... పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడించారు. లోక్ సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో... రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్టు కిరణ్ రిజిజు వివరించారు. రాజ్యాంగంపై మొదట లోక్ సభలో చర్చించాలన్న నిర్ణయానికి అందరూ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే నోటీసు ఇవ్వడం ద్వారా మాట్లాడొచ్చని, అంతే తప్ప సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం మంచిది కాదని స్పీకర్ చెప్పారని వెల్లడించారు. స్పీకర్ ప్రతిపాదనకు అందరూ సమ్మతించారని తెలిపారు.

# రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్ ల కీలక భేటీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న విభజన సమస్యల పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. ఇప్పటికే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హైదరాబాద్ లో ఒకసారి భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలనే దానిపై వీరిద్దరూ ప్రాథమిక చర్చలు జరిపారు. తాజాగా ఈరోజు ఇరు రాష్ట్రాల సీఎస్ లు భేటీ అయ్యారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో వీరి సమావేశం కొనసాగుతోంది. విభజన అంశాలపై ఏపీలో జరుగుతున్న తొలి భేటీ ఇదే కావడం గమనార్హం. రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలపై అధికారుల కమిటీ చర్చిస్తోంది. 2024 జూలై 5న రెండు రాష్ట్రాల సీఎంల సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై మరింత లోతుగా వీరు చర్చిస్తున్నారు.

## సీఎంగా తొలిసారి 'గజ్వేల్'లో రేవంత్ రెడ్డి పర్యటన... కోకాకోలా ప్లాంట్ ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తొలిసారిగా ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఆయన ఇవాళ సిద్దిపేట జిల్లాలో కోకాకోలా గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఇందుకోసం ఆయన మాజీ సీఎం నియోజకవర్గంలో పర్యటించారు.సిద్దిపేట జిల్లాలోని బండతిమ్మాపూర్‌లో హెచ్‌ఎస్‌ఎస్‌బీ కోకాకోలా ఫ్యాక్టరీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, కోకాకోలా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం అంతా కలియదిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు.

## సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట



న్యూఢిల్లీ:వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. టీడీపీ, వైసీపీ నేతలపై అసభ్యకర పోస్టులను పెట్టిన కేసుల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ లను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్ ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టులో పిటిషన్లు వేసుకోవాలని సూచిం చింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ఆయనకు రెండు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. భార్గవరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్, ఏపీ ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని సిబాల్ అన్నారు. చట్టాలు ఎప్పటివనేది ముఖ్యం కాదని... మహిళలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను చూడాలని లూథ్రా చెప్పారు. దర్యాప్తుకు కూడా భార్గవరెడ్డి సహకరించడం లేదని... సుప్రీంకోర్టు ముందు కూడా అనేక విషయాలను గోప్యంగా ఉంచారని తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పందిస్తూ... అసభ్య వ్యాఖ్య లు చేసే ఎవరైనా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని వ్యాఖ్యానించింది.

## పవన్ కల్యాణ్, షర్మిలపై బొత్స సత్యనారాయణ విమర్శలు


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని... స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హూ' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు. షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు చేసుకున్నారు.

## ఆరెస్సెస్ అధినేత వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన రేణుకా చౌదరి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

వరుసగా పిల్లలను కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా? అని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి మండిపడ్డారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఇటీవల పిలుపునిచ్చారు. దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేత రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు.దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదన్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు ఈ మాటలు చెప్పేవాళ్లు ఎంతమంది అమ్మాయిలను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రార న్నారు. మోహన్ భగవత్ ఎక్కువమంది పిల్లలను కనాలని చెబుతున్నా దని, కానీ అలా కనేందుకు మహిళలు కుందేళ్లు కాదన్నారు. పిల్లలను పెంచ గలరు? అని ప్రశ్నించారు. అలా మాట్లాడేవారి అనుభవాలు ఏమిటో బాగా తెలుసని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న ధరలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రి పాలైతే చికిత్సకయ్యే ఖర్చు భారీగా ఉంటోందన్నారు.



3 | మంగళవారం, డిసెంబర్ 3, 2024
Tuesday, December 3, 2024 | ప్రజాభూమి | తిరుపతి/ప్రకాశం/అనంతపురం

## మీర్జా షంషీర్ అలీ బేగ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ గౌస్ మొహిద్దీన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దిన్, మాజీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మీర్జా షంషీర్ అలీ బేగ్ ని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దిన్ మాట్లాడుతూ హెూదాలకు పార్టీలకు అతీతంగా మైనార్టీలకు అందరికీ అవసరాలు తీర్చే మన షంషీర్ అలీ బేగ్ అన్నభవిష్యత్తులో ఎన్నో శిఖరాలను అధిరోహించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థులు మానవతా సేవ సంస్థ కు ఫ్రీజర్ బాక్స్ అందుచేత

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలనందు పూర్వ. విద్యార్థుల సంఘమైనటు వంటి 86 87 మిత్రమండలి గ్రూప్ తరపున ఏసీ ఫ్రీజర్ బాక్స్ ను మానవతా స్వచ్ఛంద సేవ సంస్థకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కార్యదర్శి మరియు సభ్యులు 86-87 పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శి అన్నా రాము మాట్లాడుతూ మా సభ్యులలో సిక్ అయిన వాళ్ళకి ఆర్థిక సాయం అందజేయడం మా మిత్రుల్లో ఎవరింట్లో శుభకార్యం జరిగిన ఆ శుభకార్యానికి మా గ్రూప్ తరపున చిరు కానుకను అందించి దంపతులు ఆశీర్వదించడం బాయ్స్ హైస్కూల్లో ఆడియో సిస్టములు అందజేయడం జరిగింది ఇలాగనే ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ముందు ముందు అనేక మంచి కార్యక్రమాలతోటి మా యొక్క 86 87 బ్యాచ్ మిత్రులందరి సహకారంతోటి ముందుకు తీసుకెళ్తామని చెప్పేసి తెలియజేయడం జరిగింది ట్రెజరర్ తన్నీరు వెంకటరమణ మరియు సభ్యులందరూ పాల్గొనడం జరిగింది

## కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ పెద్దారవీడు మండలంలో నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ, మార్కాపురం గవర్నమెంట్ హాస్పటల్ వారితో కలిసి పెద్దారవీడు మండల గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, ఎయిడ్స్ గురించి అవగాహన కార్యక్రమం చేశామని తెలిపారు, అలానే ఎయిడ్స్ ని ఎలా నివారించాలి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒకవేళ వచ్చిన వాటిని ఎలా నిర్మూలించుకోవాలి, అనే వాటిపై ప్రజలకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటకు భీమా చేయండి రక్షణ కవచం పొందండి: ఏవ స్రవంతి

ప్రజాభూమి, రామచంద్రపురం



రబీ 2024-25 సం" సీజన్ కు సంబంధించిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద ప్రతి య్కొక్క రైతు పంట భీమా చేసుకోవాలని అని రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి శ్రీమతి స్రవంతి తెలిపారు. పంటల భీమా చేయడం వలన తూఫాన్,కరువు,అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయని తెలిపారు. సాగు చేస్తున్న పంటలను ఈ- క్రాప్ విధానంలో నమోదు చేసుకోవాలని, నిర్ణీత సమయం లో ప్రీమియం చెల్లించి కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ భీమా పథకం లో చేరడానికి అర్హులు అని తెలిపారు. తిరుపతి జిల్లా లో వేరుశెనగ కి 480/- (ఒక ఎకరాకు) మరియు వరి కి 630/- (ఒక ఎకరాకు) రైతులు సచివాలయం, రైతు సేవా కేంద్రాలు,మీ సేవా కేంద్రాల్లో ప్రీమియం చెల్లింపు చేసి రసీదు పొందవచ్చునని తెలిపారు

## డిప్యూటీ తహసీల్దార్ గా మైనుద్దీన్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విభాగంలో విధులు నిర్వహిస్తున్న మైనుద్దీన్ ను హిందూపురం కు బదిలీ చేశారు. హిందూపురంలో డిప్యూటీ తహసిల్దార్ విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన మైనుద్దీన్ కు బాధ్యతలు అప్పగించి రిలీవ్ అయ్యారు. మైనుద్దీన్ హిందూపురం తహసిల్దార్ కార్యాలయంలో గతంలో పనిచేసిన అనుభవంతో పాటు స్థానిక నాయకులకు, అధికారులకు సుపరిచితుడు కావడం, రెవెన్యూ ఉద్యోగ సంఘం నాయకుడు కావడంతో పలువురు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రేపు మన్యపురట్ల జంక్షన్ వద్ద రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమి, నర్సీపట్నం



ఈనెల 3న నాతవరం మండలం అనకాపల్లి జిల్లా సరిహద్దు రోడ్డు నిర్మాణం కోసం మన్యపురట్ల జంక్షన్ వద్ద శంకుస్థాపన కార్యక్రమం జరగనుందని మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమంకు రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరు కానున్నారని చెప్పారు. మండలానికి చెందిన కూటమి నాయకులు హాజరు కావాలన్నారు.

## అనాధ పిల్లలకు బ్యాగులు పంపిణీ చేసిన కిషన్ మోర్చా. జిల్లా అధ్యక్షుడు బొంతల

ప్రజాభూమి మార్కాపురం





పేదలకు సహాయం చేయడం మనందరి బాధ్యత అనిప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ అన్నారు. ఒంగోలులోని ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రంలోని 50 మంది విద్యార్థులకు బొంతల కృష్ణ వారి సతీమణి కుసుమ ఆధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆదియోగి ఫౌండేషన్ ద్వారా త్రిపురాంతకం లోని ఎరుకలి యానాది కులస్తులకు గత సంవత్సరం దుప్పట్లు దోమతెరలు పిల్లలకు పలకలు వారం రోజుల క్రితం మార్కాపురం చెన్నకేశవ స్వామి దేవాలయ సమీపంలో వృద్ధులు కప్పుకోవడానికి దుప్పటి లేక చలికి గజగజ వణుకుతూ వారిని చూసి చలించిపోయిన నేను వెంటనే ఒక వంద దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అనిఇందులో భాగంగా ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రంలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించామని చెప్పారు. భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా ఇన్చార్జ్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతానికి చెందిన కృష్ణ జిల్లా అంతటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు, పేదలకు, విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం బొంతల కృష్ణ దంపతులకు ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రం నిర్వాహకులు బిందు ప్రియా దంపతులు వారికి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో బొంతల దినేష్ పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారికి.. పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి

### తుమ్మలగుంట నుంచి తిరుచానూరు వరకు.. శోభాయమానంగా సాగిన ఆధ్యాత్మిక పాదయాత్ర

ప్రజాభూమి,తిరుచానూరు,




తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి సోమవారం పట్టువస్త్రాలు సమర్పించారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి తిరుచానూరు అమ్మవారి ఆలయం వరకు ఆధ్యాత్మిక పాదయాత్రను నిర్వహించారు. వేద పాఠశాలల పిల్లలతో పాటు అత్యధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు తరలివచ్చి ఈ పాదయాత్రలో చెవిరెడ్డి వెంట నడిచారు. ప్రతి ఏటా అమ్మవారికి నిర్వహించే కార్తీక బ్రహ్మోత్సవాలలో విశిష్టమైన గజవాహన సేవకు, శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో గరుడ వాహన సేవకు చెవిరెడ్డి సారెను సమర్పించడం ఆనవాయితీ. ఈ క్రమంలో తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలను తీసుకుని తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారికి సమర్పించడం జరిగింది. తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు పట్టువస్త్రాలను తీసుకుని పాదయాత్రగా అమ్మవారి ఆలయం వద్దకు వచ్చారు. ప్రతి గ్రామంలో అమ్మవారి భక్తులు సారెకు సాదర స్వాగతం పలకగా పెద్ద ఎత్తున భక్తుల గోవిందనామ స్మరణల మధ్య ఆధ్యాత్మిక పాదయాత్ర వైభవంగా సాగింది. తెల్లవారు 5 గంటలకు తుమ్మలగుంట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చెవిరెడ్డి సారె తీసుకుని తిరుచానూరుకు పాదయాత్రగా బయలు దేరారు. అనంతరం తిరుచానూరు ఆలయం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనతో పాటు తన వెంట వచ్చిన భక్తులు అందరికీ ప్రత్యేక దర్శనం టిక్కెట్లను కొనుగోలు చేయించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆపై సారె ఆలయ అధికారులకు అప్పగించారు. ఈ ఆధ్యాత్మిక పాద యాత్ర గాంధీపురం, అవిలాల, లింగేశ్వర నగర్, సైర్ నగర్, శ్రీనివాస పురం, పద్మావతీ పురం మీదుగా తిరుచానూరు వరకు సాగింది. ఆధ్యాత్మీక పాదయాత్రలో ముందుగా కోలాటాలు, చెక్క భజనలు, అమ్మవారి సంకీర్తనలు, మంగళవాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస

### ధ్యానంతో మద్యం ,మాంసాహారం వదిలేయవచ్చు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని గీతా మందిరంలో ధ్యానం పై అవగాహన కార్యక్రమాన్ని లలిత కుమా రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం,ధ్యానం ద్వారా తనకున్న దుర్మార్గా లను, మద్యం, మాంసం, అప్పుల భారం నుండి ఏ విధంగా బయటపడ్డాడో ధ్యానం యొక్క లాభాల ను ఆయన వివరించారు. అనంతరం రామ ముని రెడ్డి మాట్లాడుతూ ధ్యానం వల్ల అనేక ప్రయో జనాలు ఉన్నాయన్నారు. ధ్యానం చేయడం వలన శారీరక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, బుద్ధి వికాసం,సూక్ష్మ శరీర యానం, దివ్య చక్షువు ఉత్తేజితమవుతాయన్నారు. ధ్యానం సర్వరోగ నివారిణి అన్నారు. ప్రతి ఒక్కరూ మాంసా హారాన్ని వదిలేసి శాఖాహారాన్ని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయమే సమరసత సేవా ఫౌండేషన్ లక్ష్యం

ప్రజాభూమి మార్కాపురం



పేదలకు సహాయం చేయడం మనందరి బాధ్యత అనిప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ అన్నారు. ఒంగోలులోని ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రంలోని 50 మంది విద్యార్థులకు బొంతల కృష్ణ వారి సతీమణి కుసుమ ఆధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆదియోగి ఫౌండేషన్ ద్వారా త్రిపురాంతకం లోని ఎరుకలి యానాది కులస్తులకు గత సంవత్సరం దుప్పట్లు దోమతెరలు పిల్లలకు పలకలు వారం రోజుల క్రితం మార్కాపురం చెన్నకేశవ స్వామి దేవాలయ సమీపంలో వృద్ధులు కప్పుకోవడానికి దుప్పటి లేక చలికి గజగజ వణుకుతూ వారిని చూసి చలించిపోయిన నేను వెంటనే ఒక వంద దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అనిఇందులో భాగంగా ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రంలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించామని చెప్పారు. భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా ఇన్చార్జ్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతానికి చెందిన కృష్ణ జిల్లా అంతటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు, పేదలకు, విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించా లన్నారు. అనంతరం బొంతల కృష్ణ దంపతులకు ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రం నిర్వాహకులు బిందు ప్రియా దంపతులు వారికి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో బొంతల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

### -ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తున్న హిందూపురం పాత్రికేయులకు ప్రభుత్వం తరపున ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాత్రికేయులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తహసిల్దార్ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారిధిగా పనిచేస్తూ సమాజానికి ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నామన్నారు, అయితే సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇళ్లలో కాపురం ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు ఉండడానికి ప్రభుత్వ స్థలం పక్కా గృహం మంజూరు చేయాలని వినతిలో కోరారు, ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని స్థానిక తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## శాకాంబరిఅలంకరణలో శ్రీ శ్యామలాంబసమేతమల్లేశ్వర స్వామి..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డులో గలశ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం సందర్భంగాఉదయం నాలుగు గంటలకు శివునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారిని పుష్పాలతో అలంకరించి ధూప ,దీప , నైవేద్య , కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లుచేసి తీర్థ ప్రసాద వితరణ గావించిరి. అనంతరంసాయంత్రం నాలుగు గంటలకు స్వామివారికిఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఆర్. శివకుమార్ శర్మసుగంధ ద్రవ్యాలతో అభిషేకంచేసి స్వామివారిని శాకాంబరీ అలంకరణ నిర్వహించి పుష్పాలతో అలంకరించి భక్తులకుదర్శన ఏర్పాట్లుచేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరంఆలయ ఆవరణంలో భక్తులునెయ్యి, నూనెలతో దీపాలు పెట్టిమొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ దారులుగా పాల్గొన్న వారికి , భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల వెంకటరమణా రెడ్డితీర్థ ప్రసాదాలువితరణ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కింద 10 లక్షల చెక్కు ను అందించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

ప్రజా భూమి,చంద్రగిరి



చంద్రగిరి పట్టణం విజయ నగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవి యాదవ్ తల్లి కే. హైమావతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే పులివర్తి నాని తీసుకెళ్లారు. స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల చెక్కు మంజూరు చేస్తూ బాధితురాలి కుమారుడురవి యాదవ్ కు అందించడం జరిగింది. తన తల్లికి సి.యం సహాయ నిధి రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని కి రవి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కె కోట డిగ్రీ కళాశాలలోఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




ప్రజాభూమి, కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు ఎన్ ఎస్ ఎస్ విభాగం మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ గురించి చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఎయిడ్స్ నివారణ మార్గాలను తెలియజేస్తూ యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండాలనియు ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలని అన్నారు. అనంతరం "ఎయిడ్స్ వ్యాధి నిర్మూలిద్దాం" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ఎన్ ఎస్ ఎస్ విభాగం కో- ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, విజయ్ కృష్ణ, ఉమ, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం ఏలూరు జిల్లా మహాసభలను విజయవంతం చేయండి.

ప్రజాభూమి, వేలేరుపాడు



సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభలు డిసెంబర్ 13,14,15 తేదీల్లో బుట్టాయగూడెంలో జరుగున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయడానికి వేలేరుపాడు మండల ప్రజలు, ముఖ్యంగా ఏజన్సీ ప్రాంత ప్రజలు సహాయ, సహకారాలు అందించాలని సిపిఎం పార్టీ వేలేరుపాడు మండల కమిటీ కోరింది. మండల కేంద్రంలో సోమవారం జిల్లా మహా సభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వేలేరుపాడు మండల కార్యదర్శి ధర్మల రమేష్, జిల్లా నాయకులు మడివి దుర్గారావులు మాట్లాడుతూ ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిపిఎం మహాసభలను ఈ ఏడాది డిసెంబర్ 13,14, 15 తేదీలలో భూ పోరాటాలకు నిలయమైన ఏజన్సీ ప్రాంతం బుట్టాయగూడెంలో జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలు ప్రారంభ రోజు 13వ తేదీన బుట్టాయగూడెంలో భారీ ప్రదర్శన - బహిరంగ సభ నిర్వహిస్తామని, 14,15 తేదీల్లో ప్రతినిధుల ఉపన్యాసాలు, సందేశాలతో సభ జరుగుతుందని వివరించారు. ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ వి.ఉమామహేశ్వరరావు, కామ్రేడ్ మంతెన సీతారాం, ఇతర నాయకులు పాల్గొంటారని చెప్పారు.ఈ మహాసభలో సిపిఎం పార్టీ గత 3 ఏళ్ళుగా జిల్లాలో సాగించిన ప్రగతి, నిర్వహించిన ప్రజా పోరాటాలు,పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల ఉద్యమాలు తదితర అంశాలపై సమీక్షఉంటాయని తెలిపారు. రానున్న 3 ఏళ్ళకు సిపిఎం పార్టీ ప్రణాళిక, కర్తవ్యాలను రూపొందించు కుంటామని చెప్పారు. ఈ బహిరంగ సభలకు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారం వెంకట్రావు, గుమ్మల వెంకట నరసయ్య, సల్లం లింగయ్య, కొత్త వెంకటేశ్వర్లు,కరటం ప్రకాష్, మాడి ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రాంబాబు, సత్యం, ఊకె రాజులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తనాళాల వైద్య శిబిరం విజయ వంతం

### - 136 మంది వైద్య చికిత్సలకు ఎంపిక- 350 మందికి వైద్యపరీక్షలు





ప్రజాభూమి, వి.ఆర్.పురం

వాస్కు లర్ హాస్పటల్ హైదరాబాద్ వారి ఆద్వర్యంలో సోమవారం విఆర్ పురంలోనీ రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద నిర్వహించిన రక్తనాళాల వైద్య శిబిరం విజయవంతం అయింది. జరిగిన ఈ వైద్య శిబిరంలో మొత్తం 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, వీరిలో 136 మందికి వైద్య చికిత్స కోసం రోగులను గుర్తించారు. గుర్తించిన వారికి వాస్కులర్ హాస్పటల్ వారు ఉచితంగా సర్జరీ చేయించడం జరుగుతుందని, వారికి ఉచితంగా వైద్య సేవలు కోసం తరలించి, ఉచితంగా వైద్యం సర్జరీలు చేయడం జరుగుతుందని యేసియన్ వాస్కు లర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రమోద్, డాక్టర్ సాయి , డాక్టర్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో ఆయా గ్రామాల ప్రజలు స్తానిక ప్రజలు పురప్రనుఖులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీకమాసం చివరి రోజు వేడుకలు

ప్రజా భూమి గండేపల్లి.



కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో గండేపల్లి మండలం లో ఉన్న శివాలయాలు అభిషేకాలతో భక్తులతో కిటకిటలాడాయి. అందులో భాగంగా మండలంలో మల్లేపల్లి గ్రామంలో కొత్తూరు రామాలయం వద్ద రామకుర్తి సత్తిబాబు గురువు ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు.భక్తులు ఉదయాన్నే తల స్నానాలు ఆచరించి స్వామివారిని పల్లకిలో బాణాసంచాల మధ్య శివ నామస్మరణల తో,భజన్త్రీలతో, భక్తి గీతాలు ఆలపిస్తూ స్వామివారిని ఊరేగింపుగా గ్రామమంతట ఊరేగించారు.ఈ ఊరేగింపులో అధిక



సంఖ్యలో మహిళలు జ్యోతులను శిరస్సు మీద పెట్టుకుని గ్రామ పురవీధులలో తిరిగారు. ఈ దృశ్యాలు చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఊరేగింపులో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై, స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామంలో పాతూరు రామాలయం, నీరుకొండ తోట రామాలయాల వద్ద వైభవంగా అన్న సమారాధన లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆలయ కమిటీ సభ్యులు చేతుల మీదుగా భజన గురువు సత్తిబాబు గురువు కి ఆలయ కమిటీ సభ్యులు దుస్సాలువ కప్పి సన్మానించి సత్కరించారు.

## రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలేంటి.

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నలకు బదులిచ్చిన కేంద్ర మంత్రులు.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో సోమవారం రాష్ట్రానికి సంబంధిన ప్రయోజనాలపై అడిగిన ప్రశ్నలకు కేంద్ర సహాయ మంత్రులు బదులిచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం విద్యా సంస్థల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడానికి ముఖ్యంగా ఏలూరు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా కేటాయించిన, వినియోగించిన నిధుల వివరాలను పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరణ కోరడం జరిగింది.దీనికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి బదులిస్తూ ఏపీలో మొత్తం 45,032 పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఉన్నత విద్యా సంస్థలకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.7,480.21 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో కలిపి మొత్తం రూ.8,557.21 కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేసినట్లు మంత్రి బదులిచ్చారు.అలాగే ఏలూరు జిల్లాలో 1803 పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలకు గాను 1275 విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదించగా రూ.462.36 కోట్లు కేటాయించడం



జరిగిందని, దీనిలో రూ.310.46 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.విద్య అనేది రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో భాగం కాబట్టి సమగ్ర శిక్ష అభియాన్ కింద, స్కీమ్ నిబంధనల ఆధారంగా మౌలిక సదుపాయాల కల్పన, విద్యాసంస్థల బలోపేతానికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు అవగాహన కల్పించడానికి ఎలాంటి చర్యలు చేపట్టారు.**

**- లోక్ సభలో మరో ప్రశ్న సంధించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**- బదులిచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి .**

ఆంధ్రప్రదేశ్‌తో సహ ఏలూరు జిల్లాలో గత ఐదేళ్లలో స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు, ప్రత్యేకించి ప్రారంభకులకు అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా బదులిచ్చారు.స్టాక్ మార్కెట్ పెట్టుబడ దారులు డీమ్యాట్ ఖాతాల ద్వారా వ్యాపారం చేయాలని, అక్టోబర్ 2024 నాటికి, డిపాజిటరీలలో దేశం మొత్తం 11.82 కోట్ల మంది ప్రత్యేక డీమ్యాట్ ఖాతాదారులు నమోదు చేసుకున్నారని, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ( ఎస్ ఇ బి ఐ ) మరియు అనేక ఇతర మార్కెట్ మధ్యవర్తిత్వ సంస్థల ద్వారా పెట్టుబడిదారులకు అవగాహన పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, ఇంకా అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇండియా (ఏ ఎం ఎస్ ఐ )తో పాటు సంబంధిత అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు ( ఏఎంసీలు) కూడా పెట్టుబడిదారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారు.ప్రాథమిక పెట్టుబడి సూత్రాలు, ఉత్పత్తి లక్షణాలు, రిస్క్‌లు, పెట్టుబడిదారుల హక్కులు, బాధ్యతలు, పెట్టుబడి స్కీములకు సంబంధించిన వివిధ అంశాలను హిందీ, ఇంగ్లీషుతో పాటు వివిధ ప్రాంతీయ భాషలలో ఉచితంగా ఆన్లైన్ లో అందుబాటులో వచ్చినట్లు మంత్రి సమాధానం ఇచ్చారు.

ఏపీలో 41,15,419, ఏలూరు జిల్లాలో 88,784 మంది డీ మ్యాట్ ఖాతాదారులు ఉన్నారని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఏపీలో 482 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా 20,097 మంది పాల్గొన్నారు మంత్రి సమాధానం ఇచ్చారు.

## గిరిజన వసతి గృహాలలో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### బిజెపి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

గిరిజన విద్యార్థుల వసతి గృహాలలో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని బిజెపి జిల్లా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల అన్నారు. గిరిజన విద్యార్థుల వసతి గృహాలలోని సమస్యలను అధ్యయనం చేయడంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నేతలు సోమవారం బుట్టాయగూడెంలో గిరిజన బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా కాంచనమాల మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని గిరిజన బాలుర, బాలికల వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో చర్చించి, సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయనున్నట్లు చెప్పారు. బుట్టాయగూడెం గిరిజన బాలుర వసతిగృహం



శిథిలావస్థకు చేరుకోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు, ఈ వసతి గృహంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాలలకు సంబంధించి విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. గిరిజన బాలురకు సరైన వసతి గృహం లేకపోవడం, ఉన్న వసతిగృహం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళతామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట రామచంద్రపురం ఐటీడీఏ ఆధ్వర్యంలోనూతన భవనాన్ని నిర్మించడానికి అంచనా తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. నూతన భవన నిర్మాణానికి అంచనా వేసిన వ్యయం రెండు కోట్ల 75 లక్షల రూపాయల వ్యయాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వంతో చర్చించి, సాధ్యమైనంత త్వరగా నిధుల మంజూరుకు ప్రయత్నం చేస్తామని కాంచనమాల తెలిపారు. స్థానిక శాసనసభ్యులతో కలిసి ఈ భవన నిర్మాణానికి కావలసిన అనుమతులు త్వరగా రావడానికి కూటమి ప్రభుత్వంలో ఉన్న పెద్దలందరితోను కలిసి చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, బుట్టాయిగూడెం మండలం భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సోము హరి నారాయణ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారాల అందించాలి

### 20 13 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలి జన చైతన్య యాత్రలో నినదించిన గిరిజనులు

ప్రజాభూమి ప్రతినిధి, జంగారెడ్డిగూడెం

పోలవరం నిర్వాసితులకు సరైన ఆదారాలు ఉన్న సరైన నష్ట పరిహారం ఇచ్చే నాదుడు భారత దేశములో ఎవరు అని ఎదురు చూస్తున్నా సర్వ త్యాగలు చేసిన అమాయక నిర్వాసితులు అని ఆదివాసి మహా సభ టీం,పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జువ్వాల బాబ్జి అన్నారు.పోలవరం నిర్వాసితుల సమస్యల పై జంగారెడ్డి గూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి ఆర్డీవో ఆపిసు వరకు ర్యాలీ చేస్తూ పోలవరం హక్కుల కోసం రెండు దశాబ్దాలు గా ఎదురు చూస్తున్నా నిర్వశీత కష్టాలను ఏ ప్రభుత్వం పట్టించు కోవడం లేదు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వలని దిమాండ్ల తో



ధర్నానిర్వహించారు. వినతి పత్రాలు ఇచ్చిన ఈ 2013 చట్టాని జనవరి 1/ 2014 అమాలు చేయలని పార్లమెంట్ సభలలో ఆమోదించినప్పటికి ఏ ప్రభుత్వం వచ్చిన మాకు ఇచ్చే నష్టపరిహారం అరకొరగ ఉన్నప్పటికి సర్వం త్యాగం చేసి మూట ముళ్లతో నెత్తిన పెట్టి పొట్టను అరచేతి లో పెట్టి కాపర్ డ్యామ్ ప్రభావం వలన నిర్వశీత ప్రజాలను, కంటికి కనపడని జీవరాసులను ఏ విదముగా తుంగలో తొక్కుతారో అదే విదముగా ప్రస్తుత నిర్వాసితుల పరిస్తితి కనబడు తుందని అన్నారు.ఇకనైన ప్రభుత్వం కళ్ళు తెరిసి మానవత్వం తో మా సమస్యలు క్షేత్ర స్తాయి లో పర్యావేక్షించి పరిశీలన చేసి ప్రతి ఒక్కరికి సమస్యను పరిష్కారించుటకు చట్టం గురించి అదికారుల ప్రజా ప్రతి నిదులు ఒక ఆలోచన విదానముతో న్యాయ బద్దముగా పని చేసి మాకు పునర్జన్మను కల్పించి న్యాయం చేస్తారని కూటమి ప్రభుత్వని కోరుతున్నామన్నారు.గతం 2005 నుండి 2024 ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇప్పటి నుండి మరొక ఎత్తు ఇదే గాని పునరుద్దరణ అయితే నిర్వాసితులంత ఐకతతో మా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రిలేనిరహర దీక్ష చేపడతామనిహెచ్చరించారు.

## ఘనంగా... విసరపు వారసత్వ సంతతి సమారాధన

ప్రజాభూమి ప్రతినిధి, పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఇద్దరన్నదమ్ములకు చెందిన విసరపు బ్రదర్స్(మరిడయ్య, సుబ్బారావు) వారసులు సుమారు 150మంది పిఠాపురం లో కార్తీక వన సమారాధన చేసుకున్నారు. ఉద్యోగ, వ్యాపార, విద్యకోసం వివిధ ప్రాంతాలలో నివాసం ఉన్న వారి కుటుంబసభ్యులంతా ఆదివారం పిఠాపురం చేరుకొని డా.. ఉమర్ ఆలీషా ఆశ్రమ ప్రాంగణం లో ఆట, పాటలతో యోగ క్షేమాలతో సేద తీరారు. తమ కుటుంబ పెద్దలను ఘనంగా సత్కరించు కుని వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. పిల్లలంతాఒక్కచోట ఇలా కలవడం చూసిన పెద్దల ఆనంద పరవశానికి అడ్డే లేకుండా పోయింది.తక్కువ సమయం లో అందరినీ ఒకచోట చేర్చడం లో విసరపు వాసు, మాధవ, శంకర్ ల కృషి అభినందనీయమని వారసులంతా కొనియాడారు.



## పిఠాపురంలో అలా మొదలైంది అనే చిత్ర బృందం ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడ్డ అనిపించుకుంటుందని దానికి నిదర్శనంగా పిఠాపురంలో పలు సినిమాలు ఇక్కడ చిత్రికరించడం వాటికి సంబంధించిన ఆడియో రిలీజ్ లు ట్రైలర్ రిలీజ్ లు వంటివి ఏర్పాటు చేయడం పిఠాపురం ప్రఖ్యాతిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకే సినీ వర్గం మొత్తం ప్రయత్నిస్తుందనీ అన్నారు.ఈ సందర్భంగా పిఠాపురంలో అలా మొదలైంది అనే సినిమాని చిత్రీకరిస్తున్నామని ఈ చిత్రం దర్శకుడు చంద్ర మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసు కలిసి పిఠాపురంలో అలా మొదలైంది సినిమా ఇన్విటేషన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు



మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జనసేన నాయకుడు బీ.ఎన్.రాజు,ఓదూరి కిషోర్, సినిమా బృందం పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ - మీ కోసం ప్రతి మండల తాహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుందని ప్రజలు ఉపయోగించుకోవాలి

### - ఆర్డీవో రాణి సుస్మిత.

ప్రజా భూమి కొవ్వూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి మండల తాహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను అక్కడ అందచేయాలని రెవిన్యూ డివిజన్ అధికారి రాణి సుస్మిత పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలిసి స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత మాట్లాడుతూ "పిజిఆర్ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి ఈ రోజు మూడు అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించి దరఖాస్తు దారునికి తగిన న్యాయం చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు సూచించారు. మీ కోసం లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరు లు పాల్గొన్నారు.



## నిస్వార్థ సేవలకు గుర్తింపు ఉంటుంది: ప్రభుత్వ విప్ యనమల దివ్య

ప్రజా భూమి తుని



పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.మన టీడీపీ యాఫ్ లో నిరంతరం పని చేసి మంగళగిరి పార్టీ ఆఫీసు నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ చూపించిన తుని నియోజకవర్గంలో 10 మంది ఎంపికైయ్యారు వీరికి ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య సారిపిల్లి అప్పల కొండ,సుర్ల రాములకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు

## గొల్లప్రోలు నగర పంచాయతీకి మహార్దశ

### -పట్టణాభివృద్ధిలో పవన్ మార్క్ -రూ.6 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాభూమి, గొల్లప్రోలు



పిఠాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ చొరవతో గొల్లప్రోలు నగర పంచాయతీకి మహార్దశ పట్టనుంది. నిన్నటి దాకా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గొల్లప్రోలు నగర పంచాయతీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సుమారు 6 కోట్ల రూపాయలు విడుదల చేసింది.దీంతో గడిచిన కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులు త్వరలో పూర్తయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా నగర పంచాయతీ పరిధిలో దీర్ఘకాలికంగా నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.పట్టణ శివారు ముంపు ప్రాంతంలో గల జగన్ కాలనీకి 4 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం,నిర్మాణ దశలో నిలిచిపోయిన తహసిల్దార్ కార్యాలయ భవనం, అర్బన్ హెల్త్ సెంటర్, డంపింగ్ యార్డ్ కాంపౌండ్ హాల్ గోడ నిర్మాణం, సూర్యుడు మంచినీటి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం, రైతులు పంట పొలాలకు పుంత రోడ్లు,పలు సిసి రోడ్లు, ప్రధాన డ్రైనేజీలు నిర్మాణం,గొల్లప్రోలు ప్రజల మంచినీటి కష్టాలు తీర్చేందుకు తాటిపర్తిలో రెండు బోర్లు ఏర్పాటు అలాగే తాటిపర్తి నుండి గొల్లప్రోలు వరకు ఉన్న పాత పైప్ లైన్ తొలగించి నూతనంగా కొత్త లైన్ నిర్మాణం, గొల్లప్రోలులో ఏలేరు కెనాల్ వద్ద వాటర్ సప్లైకి మూడు కొత్త బోర్లు ఏర్పాటు, గొల్లప్రోలు పంప్ హౌస్ వద్ద మరో మూడు మోటర్లు ఏర్పాటు చేయడంతో పాటు స్థానిక ఈ బీసీ కాలనీ ఓవర్ హెడ్ ట్యాంక్ పైకి వెళ్లే పైప్ లైన్ మార్పు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.

## అసెంబ్లీలో కడలి కష్టాలు వినిపించిన యనమల దివ్య

### ప్రభుత్వ విప్ ను అభినందించిన గంగపుత్రులు

ప్రజా భూమి తుని



అసెంబ్లీలో తమ వాణిని గట్టిగా వినిపించిన ప్రభుత్వ విప్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య కు తొండంగి మండలంలోని మత్స్య కార నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చిన యనమల దివ్యను మత్స్య కార పెద్దలు అభినందనలతో ముంచెత్తారు.జిల్లా మత్స్య కార సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ,మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు ఆధ్వర్యంలో మత్స్య కారులు ప్రభుత్వ విప్ యనమల దివ్యను కలిసారు.తమ జీవన స్థితిని చేపల వేటలో ఎదురీదుతున్న కష్టాలను బాధ్యతాయుత ప్రజాప్రతినిధిగా అసెంబ్లీలో తమ వాణి వినిపించడం హర్షణీయమని గంగపుత్రులు పేర్కొన్నారు. ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలోచొక్కా కాశీ, చొక్కా మహంకాళి, చొక్కా బుల్లెబ్బాయి, సూరాడ రాంబాబు, చవ్వాకుల దేవుడు,బడేమంగ,యజ్జల రమణ,ముత్తి రమణ,గంటా లక్ష్మణ్, వేరిపల్లి కాశీరాజు, చొక్కసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సహా హృదయము గల వ్యక్తిత్వం చాటుకున్న సచివాలయం ఉద్యోగి సాగర్"

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పిఠాపురం పురపాలక సంఘం సంబంధించి 15 వార్డు మోహన్ నగర్ తొమ్మిదవ సచివాలయంలో పరిధిలో ఒకటో తారీఖున వృద్ధులకు వికలాంగులకు అవతాతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఇంటింటికి సచివాలయం ఉద్యోగులు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వాలి ఇస్తున్నారు కూడా ఇదే తరుణంలో తొమ్మిదో సచివాలయం మోహన్ నగర్ వాసం శెట్టి నాగేశ్వరరావు నాలం సింహాచలం వీళ్ళిద్దరూ ఆరోగ్య రీత్యా వైజాగ్ గవర్నమెంట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటుండగా ఉండగా పెన్షన్ రాదేమో అని కొంత ఆందోళనకు గురయ్యారు ఈ తరుణంలో తొమ్మిదో సచివాలయం ఉద్యోగి అడ్మిన్ సాగర వాళ్లకి ఫోన్ చేసి మీరేమీ కంగారు పడొద్దు మీ చెంతకే పెన్షన్ వస్తది తెచ్చి ఇచ్చే బాధ్యత మాది అని వాళ్లకి భరోసా ఇవ్వడంతో ఆనందాలకు అంతులేదు సోమవారం ఉదయాన్నే వైజాగ్ గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి వాసంశెట్టి నాగేశ్వరావుకి .నాలం సింహాసనానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం జరిగింది. పలువురు ఉద్యోగులు సాగర్ ని అభినందించారు.

## కార్తీకంలో కోట్లకు పడగలెత్తిన సత్యదేవుడు

### హుండీల ద్వారా 3 కోట్లు రాబడి

ప్రజా భూమి తుని



కార్తీకంలో సత్యదేవునికి కానుకల మోత మోగింది.కార్తీక మాసంలో స్వామివారి హుండీలను రెండు మార్లు తెరిచి లెక్కింపు చేసారు.ఈనెలలో సత్యదేవునికి హుండీల ద్వారా 3 కోట్ల రూపాయల మేర ఆదాయం చేకూరింది.ఈనెల 19 తేదీన మొదటీ విడతలో హుండీలను లెక్కిస్తే కోటి 70 లక్షలు కానుకలువచ్చాయి.రెండో దఫాఇవాళ హుండీలను తెరిచి లెక్కించారు.13 రోజులకు గాను కోటి 30వేలు ఆదాయం లభించింది.అంతేకాకుండా52గ్రాముల బంగారం,కేజీ125 గ్రాముల వెండి ఆభరణాలు స్వామి వారికి కానుకలుగా లభించాయి.ఆలయ చైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్,ఏఈవోల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు జరిగింది



## "హర హర మహాదేవ శంభో శంకర అంటూ మారుమోగిన పిఠాపురం పాతగయ క్షేత్రం

### కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో పాదగయకు పోటెత్తిన భక్తులు "

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా పాదగయ క్షేత్రంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున నుంచే ఆలయ పుష్కరిణిలో పవిత్ర స్నానమాచరించి కార్తీక దీపాలను వెలిగించి పుష్కరిణిలో విడిచి పెట్టారు. ఆలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మారుమోగింది. భక్తులందరూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తి పారవశ్యంతో తమ భక్తిని చాటుకున్నారు. ఆలయంలో భక్తులు ఆ పరమశివుని దర్శించుకోవడం కోసం భక్తి భావంతో పిఠాపురం పాపగయ



క్షేత్రంలో క్యూ లైన్ లో దర్శనం చేసుకుంటున్నభక్తులు. ఆలయ సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆలయ సిబ్బంది .భక్తులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. చంటి పిల్లలకు తల్లులు పాలిచ్చేందుకు ప్రత్యేక గృహాలను ఏర్పాటు



చేయడం జరిగింది. భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కె కనకారావు ఆదేశాల మేరకు శానిటేషన్ సిబ్బంది ప్రత్యేకంగా ఆలయంలో పరిశుభ్రతను చేశారు. కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో పలువురు ప్రముఖులు ఆలయాన్ని సందర్శించారు.

## వైసీపీ హయాంలో చేపట్టిన పనుల వివరాలు తెలపాలి

### టిడిపి గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు సుబ్బారావు డిమాండ్ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు

ప్రజాభూమి, గొల్లప్రోలు

వైసీపీ ప్రభుత్వ హయాంలో గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై పూర్తి సమాచారం ఇవ్వాలని నగర పంచాయతీ కమీషనర్ రవికుమార్ ను టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన పలువురు టిడిపి నాయకులతో కలిసి నగర పంచాయతీ కార్యాలయానికి వెళ్లి 2023 సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఇప్పటివరకు చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని కోరుతూ సమాచార హక్కు చట్టం కింద నగర పంచాయతీ కమీషనర్ కు దరఖాస్తు చేశారు. ఓం సాయి కన్స్ట్రక్షన్ కు సంబంధించి కాంట్రాక్టర్లు వల్లభశెట్టి సత్యనారాయణ, వల్లభ శెట్టి పణి ల ఖాతాలకు సిసి రోడ్లు, సి సి డ్రైన్ లు, పలు రిపేర్ల ఖర్చుల నిమిత్తం నామినేషన్ పద్ధతిపై ఇప్పటివరకు ఎంత సొమ్ము జమ చేశారు, జమ కాబడని వివరములు తెలుపవలసిందిగా కోరారు. రక్షిత మంచినీటి సరఫరా నిమిత్తం రిపేర్ల పేరుతో చేసిన ఖర్చుల వివరాలు తేదీతో సహా తెలపాలని, వీధిలైట్ల కొనుగోలు, రిపేర్లు నిమిత్తం చేసిన ఖర్చులు వివరములు తెలపదాన్ని దరఖాస్తులో పేర్కొన్నారు. జగన్ కాలనీలో కొత్తగా వేసిన లైట్లకు ఎంత సొమ్ము కేటాయించారు, ఏ కంపెనీ నుండి ఏ ఏ వాట్ బల్బులు కొనుగోలు



చేశారు కాంట్రాక్టు పద్ధతి పై ఇచ్చారా నామినేషన్ పద్ధతి పై యిచ్చారా వివరాలు తెలపవలసిందిగా కోరారు. మార్కెట్ ఆసీలు పాటకు సంబంధించి గత 6 సంవత్సరముల కాలం నుండి ఏ సంవత్సరం ఎంత సొమ్ముకు పాట పాడి యున్నారు, పెంచిన పాట మొత్తం వివరములు, 2024-25 సంవత్సరం పాట ఎంత మొత్తం పెంచి పాడారు వివరములు తెలపాలని, చెత్త తరలించేందుకు ట్రాక్టర్ల టెండర్లు ఏ సంవత్సరంలో పిలిచారు ఇప్పటివరకు ఏ విధంగా పొడిగించారు జీవో కాపీలు ఇవ్వాలని, త్రాగునీటి సరఫరా ట్యాంకర్లకు సంబంధించి టెండర్లు ఏ విధంగా పిలిచి యున్నారు ట్యాంకర్ల నిమిత్తం చేసిన ఖర్చులు వివరాలు తెలపవలసిందిగా దరఖాస్తులో కోరారు. తాము కోరిన సమాచారం 7 రోజులలోపు తెలపాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని కమీషనర్ రవికుమార్ కు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మాజీ చైర్ పర్సన్ శీరం మాణిక్యం, టిడిపి నాయకులు దువ్వా తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన చిత్రాడ.కృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురంపట్టణంలో వైశ్యస్ కి సంబంధించిన టిడిపి నాయకులు కేశవరం కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుకీ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారాజ్యంలో నామినేటే పదవులు విభాగంలో మా వైశ్యస్ కి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ప్రకటించడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకీ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని కృష్ణ అన్నారు.మా వైశ్యాస్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కి మర్యాదపూర్వకంగా కలిసి



పిఠాపురం నియోజకవర్గ టిడిపి ఆర్యవైశ్య అధ్యక్షులు కేశవరపు కృష్ణ. కన్యకా పరమేశ్వరి ఆలయ సెక్రెటరీ కంచర్లనగేష్ . బొండా శ్రీనివాసు ఇమిటి శెట్టి ప్రసాద్ తదితరులు అభినందనలు తెలుపుతూ మా యొక్క సమస్యలు ఏవైతే ఉన్నాయో ఆ సమస్యల్ని మీరు పరిష్కరించాలని. ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో పాడ్యమి దీపాలు

ప్రజాభూమి, గొల్లప్రోలు

కార్తీక మాసం ముగింపు సందర్భంగా గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోగల శివాలయాలలో సోమవారం భక్తిశ్రద్ధలతో భక్తులు పాడ్యమి దీపాలు వెలిగించారు. కార్తీక పాడ్యమిని పురస్కరించుకొని స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుండే కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి పెదబాబీ ఆధ్వర్యంలో సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## నేడు పురపాలక సంఘ కమిషనర్లతో సమావేశం!

ప్రజాభూమి రామచంద్రపురం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో గల 6 పురపాలక సంఘ కమిషనర్లతో సమీక్ష సమావేశం జరగనున్నట్లు రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ వి.ఐ పి.ఐ .నాయుడు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన ద్వారా ఈవిషయాన్ని



తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన పురపాలక శాఖ రీజినల్ డైరెక్టర్ , కమ్,అప్పీలేట్ కమిషనర్, సిహెచ్ నాగేశ్వరరావుతో మంగళవారం ఉదయం 10.గంటలకు రామచంద్రాపురం పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు ఈ సమావేశం జరనున్నట్లు ఆయన తెలిపారు.

## హైందవ శంఖారావం విజయవంతం కావాలని వి హెచ్ పి సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణం లో ఈరోజు విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు సమావేశం స్థానిక కోనేటి బడి ఆవరణలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు పాల్గొని మాట్లాడుతూ వచ్చే నెల జనవరి 5 న విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావం బహిరంగ సభ భారీగా హిందూ బంధువులు హాజరు కావాలని తెలిపారు.హిందూ ఆలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తప్పించి, ఉత్తమ ధార్మిక సంస్థలకు అప్పగించాలని ,దేవాలయాలు స్వయం ప్రతిపత్తిని కల్పించాలని కోరుతూ అన్ని మండలాల్లో వి హెచ్ పి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జనవరి 5 న బహిరంగ సభకు హాజరై హిందూ ఐక్యతను చాటాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రాంత కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ కోరారు. అనంతరం వి హెచ్ పి బహిరంగ సభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వి హెచ్ పి మండల అధ్యక్షులు అలమండ దుర్గాప్రసాద్ , ప్రధాన కార్యదర్శి



కటకం కిరీటి, జిల్లా ధర్మ ప్రచారక్ తోట మహేశ్వరరావు, రాతికింది కృష్ణారావు, జిల్లా బి కె యస్ ప్రధాన కార్యదర్శి ఆకుల హరిబాబు,తోట వీర రాఘవరావు,కొల్లా శ్రీనివాస్,గొల్లపూడి గణేష్,గరికి నాగు,బుద్ధ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నగర సంకీర్తన భక్తులను సన్మానించిన టిడిపి నాయకులు గొంతిన సురేష్

ప్రజా భూమి ప్రత్తిపాడు

భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తూ గ్రామమంతా నడిచి భగవన్నామస్మరణలో లీనం కావడం వలన మానసిక ప్రశాంతత,ఆరోగ్యం చేకూరుతుందని సీనియర్ టిడిపి నాయకులు,లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షుడు గొంతిన సురేష్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో పవిత్ర కార్తీక మాసంలో కొంతమంది భక్తులు నెలరోజుల పాటు వేకువజామున 4 గంటల నుండి గోమాతను గ్రామం అంతా తిప్పి పూజలు చేస్తూ నగర సంకీర్తనలు చేశారు.సోమవారం నగర సంకీర్తన ముగింపు సందర్భంగా వారికి టిడిపి నాయకులు గొంతిన సురేష్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల్లో ఐక్యతను పెంచడానికి,సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. సంకీర్తనలో ఉండే అక్షరాల శక్తి వలన నగర సంకీర్తనం చేసేవారికి, వినేవారికి కూడా మంచి జరుగుతుందని,అందరితో కలిసి మంచి జీవించడం అలవడుతుందని అన్నారు.ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు బాదం రాజుబాబు ,గంటా గంగబాబు, పంది



భద్రరావు,మేకల భద్రం, లింగంపల్లి చంటిబాబు, లింగంపల్లి మాధవ్,చోడిశెట్టి శ్రీను,రెడ్డి వెంకటేష్ ,కాసాని బాబీ ,మర్రి సాయి,మర్రి దుర్గ,గండికోట దుర్గ జగదీష్ లను గొంతిన సురేష్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు గంటా నాగేశ్వరావు, గంటా చంటి బాబు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## భీమేశ్వరుని సన్నిధిలో ముఖ్యమంత్రి కార్యదర్శి!





ప్రజాభూమి, రామచంద్రపురం.

దక్షిణ కాశీగా విరాజిల్లు తున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజక వర్గం ద్రాక్షారామంలో వేంచేసియున్న శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామిని ముఖ్య మంత్రి కార్యదర్శి, ఐఏఎస్ అధికారి ప్రద్యుమ్న సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారిణి అల్లు దుర్గాభవాని , జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, రామచంద్రపురం ఆర్డీఓ డి.అఖిల సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రద్యుమ్న కుటుంబ సభ్యులు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయనకు భీమేశ్వర స్వామి ఆలయ విశిష్టతను వివరించారు.

## అన్నా క్యాంటీన్ ను పరిశీలించిన మంత్రి తండ్రి సత్యం



ప్రజాభూమి, రామచంద్రపురం.

నిరుపేదలు, కార్మికుల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. సోమవారం సాయంత్రం రామచంద్రపురం లో గల అన్న క్యాంటీన్ ను ఆయన పరిశీలించారు. అన్నా క్యాంటీన్లో సరఫరా చేస్తున్న ఆహారాన్ని తిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అన్న క్యాంటీలను నిర్వహిస్తుందని, నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంతో పాటు, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, సానిటేషన్ కు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం మున్సిపల్ అధికారులు సహాయం తీసుకోవాలని సూచించారు. అన్న క్యాంటీన్ సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తాను, మంత్రి సుభాష్ పరిష్కరిస్తామని హామీ అన్నారు.

## కుక్కల్ని పట్టించి ప్రాణాలు కాపాడండి మహాప్రభో!

### 25వ వార్డు కౌన్సిలర్ కోటిపల్లి లక్ష్మీ శివాజీ.



ప్రజాభూమి,రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపాలిటీలో పరిధిలో గల కుక్కలను పట్టించి చిన్నారులను ప్రాణాపాయం నుండి తప్పించాలని 25వ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ కోటిపల్లి లక్ష్మీ శివాజీ కోరారు. ఈ మేరకు సోమవారం 25వ మున్సిపల్ వార్డులో సాయంత్రం సమయంలో పదుల సంఖ్యలో కుక్కలు దారి వెంబడి వెళుతున్న వారిని తమురుకుంటూ వెళ్లడంతో భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు .అలాగే చిన్నపిల్లలు ప్రైవేట్ కి వెళ్లే సమయంలో మాటు గాసిన కుక్కలు పిల్లలను తమురుకుంటూ పోవడంతో రాత్రి వేళలో సైకిల్ పై వెళ్తున్న విద్యార్థులు భయపడి కింద పడిపోయి దెబ్బలు తగిలిన పరిస్థితి ఏర్పడిందని శివాజీ తెలిపారు. అయితే కుక్కలు విషయంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా లక్ష్మి శివాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చిన్న పిల్లలు కుక్కల బారిన పడకుండా అధికారులు స్పందించి కుక్కలు పట్టించాలని ఈ సందర్భంగా లక్ష్మీ శివాజీ కోరారు.

## యాంత్రీకరణ వలన వ్యవసాయ సాగులో తక్కువ పెట్టుబడి సమయం ఆదా తో పాటు రైతులు అధిక లాభాలను పొందవచ్చు.

### వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

వ్యవసాయసాగులో యాంత్రీకరణ పద్ధతులను అవలంబించడం ద్వారా సమయం ఆదా, తక్కువ పెట్టుబడి ఖర్చుతో ఎక్కువ లాభాలను పొందవచ్చు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్ రైతులకు తెలియచేశారువ్యవసాయ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రాజవోలు గ్రామం లో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ )కాంప్ నాల్గవ రోజు వ్యవసాయంలో యాంత్రికరణ మరియు ఎలుకల నివారణ యాజమాన్యం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాల వినియోగం ద్వారా ఈ రోజు మనం చూస్తున్నట్లుగా పెద్ద ఎత్తున వ్యవసాయం చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. జిపిఎస్ –గైడెడ్ ట్రాక్టర్ల నుండి ఆటోమేటిక్ నీటిపారుదల వ్యవస్థల వరకు, వ్యవసాయ యంత్రాలలో పురోగతి రైతులు అన్ని స్థాయిలలో మరింత సమర్థవంతంగా, ఉత్పాదకంగా పని చేయడంలో సహాయపడుతున్నాయన్నారు. అగ్రికల్చర్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డా.డి.సాయి గంగాధరరావు మాట్లాడుతూ యాంత్రీకరణ వలన వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని అన్నారు. మూడు నుండి నాలుగు సంవత్సరాలకొకసారి నేలను సబ్ సాయిలర్ తో దున్నుట వలన నేలలో ఉన్న పోషకాలు ఉపరితలంలోకి చేరి మొక్కకు అందుతాయని మరియు మొక్కల యొక్క వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే వివిధ యంత్రాలు ప్రదర్శిస్తూ వాటి యొక్క పని తీరు గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం ఎలుకల నివారణ కై విషపు ఎర తయారు చేసే విధానాన్ని ఎంటమాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా బి.అనూష రైతుల సమక్షంలో ప్రదర్శన ద్వార వివరించడం జరిగింది. ఎలుకల సమగ్ర నివారణ కై రైతులు సామూహిక విధానాలను అవలంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జి డా. సి హెచ్. సునీత, డా. హెచ్. శ్రీనివాస్ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు, రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, మరియు ఆర్బీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అవయవ దానం పునర్జన్మే! బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు మూర్తి

స్వీటిస్టాల్ చక్రి అవయవ దానానికి అంగీకారం.
50వ పుట్టినరోజు పురస్కరించుకుని తీసుకుని నిర్ణయం.
చక్రీని ఆదర్శంగా తీసుకుని మరింతమంది ముందుకు రావాలి.

ప్రజాభూమి ,రామచంద్రపురం.

అవయవ దానం అనేది పునర్జనమేనని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి అన్నారు.ద్రాక్షారామం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, రక్తదాన, నేత్రదాన మోటివేటర్ కంచర్ల చక్రధర్ రావు (చక్రి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరుమూర్తి ఆధ్వర్యంలో తన 50వ పుట్టినరోజు పురస్కరించుకొని అవయవ దానానికి అంగీకార పత్రం అందజేశారు.కాకినాడ డాక్టర్ బాదం బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ దీవి రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తొగరు మూర్తి తెలిపారు.ఈ సందర్భంగా తొగరుమూర్తి మాట్లాడుతూ అవయవదానంతో మరణించిన తర్వాత ఎనిమిది మందికి



పునర్జన్మ ఇవ్వచ్చునని అన్నారు. మనం చనిపోయాక వ్యర్థ పదార్థంగా మట్టిలో కలిసిపోవడం కంటే మనలోని అవయవాలు ఎవరికో ఒకరికి ఉపయోగపడతాయంటే అంతకంటే కావలసింది ఏముంటుంది.మనిషి చనిపోయాక కూడా తన కళ్ళు లోకాన్ని చూడాలంటే నేత్రదానం ద్వారానే జరుగుతుందని తెలిపారు. భారతదేశంలో కళ్ళు లేని వారు లక్షల్లో ఉన్నారు మనం చనిపోయాక మట్టిలో కలపకుండా వేరే వాళ్ళకి నేత్రదానం చేయాలని,ప్రతి ఒక్కరు చక్రధర్ ని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని తొగరు మూర్తి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అవయవదాత చక్రధర్ మాట్లాడుతూ తన కళ్ళు కాలేయం మూత్రపిండాలు గుండె ఊపిరితిత్తులు ప్యాంక్రియాస్, ఇతర అవయవాలు మార్పిడికి లేదా వైద్యశాస్త్ర పరిశోధనకు తను చనిపోయిన తరువాత పదిమందికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని తన అవయవాల్ని దానం చేస్తున్నట్టు, తన పుట్టినరోజు సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అవయవ దాతను స్ఫూర్తిగా తీసుకుని మరి కొంతమంది నేత్రదానానికి, అవయవదానానికి ముందుకు రావాలని తొగరుమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, నేత్రదాన మోటివేటర్ నరాల రాధాకృష్ణ,డివిఎస్ రాజు, పేపకాయలు రాంబాబు,దెయ్యాల సత్యనారాయణ,సుంకర చిన కాపు,మహమ్మద్ గౌస్, పెండ్యాల శ్రీధర్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది విభిన్న ప్రతిభావంతులకు80 వేల రూపాయలు విలువైన ఆర్టిఫిషియల్ లింబ్స్

### అందజేసిన.. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

దైనందిన జీవితంలో రోజువారి పనులను ఎవరు మీద ఆధారపడకుండా చేసుకునేందుకు వీలుగా 8 మంది విభిన్న ప్రతిభావంతులకు రు. 80 వేల రూపాయల విలువ గల ఆర్టిఫిషియల్ లింబ్స్ ను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో పి జి ఆర్ ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా 8 మందికి కృత్రిమ అవయవాలను (ఆర్టిఫిషియల్ లింబ్స్) కలెక్టర్ పి.ప్రశాంతి.. జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ డి సీతారామమూర్తి ఇతర జిల్లా



అధికారులతో కలిసి పంపిణీ చేశారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ద్వారా డిస్ట్రిక్ట్ డిజబుల్ రిహబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ ను విభిన్న ప్రతిభావంతులయిన చేట్ల రాజు వెలుగు బంధ, ఎర్రం శెట్టి సూర్యకుమారి సింగంపల్లి, గొందు త్రిమూర్తులు రాజమండ్రి, ఆకుల తిమ్మయ్య కొవ్వూరు పాడు, షేక్ అహ్మద్ భాషా బొమ్మూరు, మేకల కృష్ణ కాతేరు, నాగమణి రాజమహేంద్రవరం, సెల్వమణి బొమ్మూరు వారికి ఒక్కొక్కరికి రు. 10 వేల రూపాయలు విలువ గల ఆర్టిఫిషియల్ లింబ్స్ ను అందించడం జరిగిందన్నారు. కలెక్టర్ ఈ సందర్భంగా వారి వద్దకే వచ్చి వారికి కృత్రిమ అవయవాలు అందించి వాటి పనితీరును పరిశీలించి, వారి యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ డి సీతారామమూర్తి, డి డి ఆర్ సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ పెద్దిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కడియం ప్రాంతాన్ని పర్యటక పరంగా ఆకట్టుకునే రీతిలో అభివృద్ధి - కలక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రభుత్వ ప్రవేటు భాగస్వామ్యంతో కడియం నర్సరీలను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దేలా నర్సరీ ప్రతినిధులతో సంప్రదించడం, కార్యరూపం దాల్చడం పై సమన్వయ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరు ఛాంబర్ లో పర్యటక, హార్టికల్చర్, రెవిన్యూ, పంచాయతి రాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, కడియం నర్సరీలను పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే విధంగా వివిధ రకాల అంశలతో కూడిన రీతిలో అభివృది చెయ్యాల్సి ఉంటుందన్నారు. బోటింగ్, స్టాల్స్, జిప్ లాగ్, అడ్వంచర్ స్పోర్ట్స్ తదితర అంశాల సమ్మేళనంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఏదో ఒక దానితో సరిపెట్టడం వల్ల పర్యాటకులను ఆకర్షించడం సాధ్యం అయ్యే అవకాశాలు ఉండవని తెలిపారు. టూరిజం అభివృద్ధి వలన ఈ ప్రాంతానికి గుర్తింపు తో పాటు, ఇక్కడి వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. స్టాల్స్ ప్రతిపాదన కోసం లే అవుట్ సిద్దం చేసి, కేటాయింపులు పై ప్రణాళిక అందచేయాలని ఆదేశించారు. సౌందర్య, వాస్తుశిల్పి, ఎక్కువ మంది సందర్శించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొవాల్సి ఉంటుందన్నారు.





కడియం ప్రాంతాన్ని శానిటేషన్ పరంగా చక్కటి నిర్వహణా వ్యవస్థ ఉండాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏపీఎంఐపి పిడి ఏ దుర్గేష్, జిల్లా పర్యటక అధికారి పి. వెంకటాచలం , పర్యటక శాఖ మేనేజర్ సీహెచ్.. పవన్ కుమార్, డిప్యూటి ఈ ఈ (పర్యటక) జి ఎస్ వివి సత్యనారాయణ, సహాయ మేనేజర్ ఆర్ గంగా రాజు, జిల్లా హార్టీకల్చర్ అధికారి బి. సుజాత కుమారి, కడియం తహసిల్దార్ కే.పోసుబాబు, ఎంపిడివో కే. రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కలక్టరేట్ లో ప్రతి సోమవారం ఆధార్ నమోదు , నవీకరణ కేంద్రం - జిల్లా అభివృద్ధి అధికారి పి. వీణాదేవి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు జిల్లా వ్యాప్తంగా వివిధ అర్జికి అందజేసేందుకు వొచ్చే ప్రజల కోసం ఆధార్ కేంద్రం ను నిర్వహించనున్నట్లు జిల్లా అభివృద్ధి అధికారి పి. వీణా దేవి తెలియ చేశారు. సోమవారం ఉదయం కలక్టరేట్ లో ఆధార్ కేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వీణాదేవి వివరాలు తెలియ చేస్తూ, జిల్లా వ్యాప్తంగా 102 గ్రామ సచివాలయాలలో ఆధార్ కిట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాంకేతిక పరమైన ఇబ్బందులూ లేకుండా ఎప్పటికప్పుడు సాంకేతిక నిపుణులు జిల్లా కేంద్రంలో అందుబాటు లో ఉంచి సమస్యలను పరిష్కారం చేస్తున్నట్లు వీణా దేవి తెలిపారు. మండలాలు వారీగా అందుబాటులో ఉంచిన ఆధార్ కిట్స్ సంఖ్య చాగల్లు 4 , దేవరపల్లి 3 , గోపాలపురం 3 , కొవ్వూరు రూరల్ 5 , కొవ్వూరు అర్బన్ 1 , నల్లజర్ల 5 , నిడదవోలు రూరల్ 4 , నిడదవోలు అర్బన్ 1 , పెరవలి 5 , తాళ్లపూడి 3 , ఉండ్రాజవరం 4 , అనపర్తి - 5 బిక్కవోలు 5 , గోకవరం



4 , కడియం 5 , కోరుకొండ 5 , రాజమండ్రి రూరల్ 7 , రాజమండ్రి అర్బన్ 17, రాజానగరం 7 , రంగంపేట 5 , సీతానగరం లో 4 కిట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఆధార్ సేవలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందులో భాగంగా కొత్త ఆధార్ కార్డు నమోదు , తప్పనిసరి బయోమెట్రిక్ నవీకరణ (వయస్సు 5-7 మరియు 15-17) , డెమోగ్రాఫిక్ అప్డేట్ ,(చిరునామా ఫోన్ నెంబర్, పేరులో తప్పులు తదితర వివరాలు) , చేతి వేలి ముద్రలు నవీకరణ (బయో మెట్రిక్ అప్డేట్) , డాక్యుమెంట్ నవీకరణ (2011 నుండి 2016 మధ్య ఆధార్‌ను నమోదు చేసుకున్న వారు) వంటి సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కస్ యూనియన్ ప్రతినిధులు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారము యూనియన్ ప్రతినిధులు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధనపు కమిషనర్ ఏస్. వెంకట రమణ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలగా ఇంజనీరింగ్ విభాగంలో టెక్నికల్, నాన్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. టెక్నికల్ ఉద్యోగులకు రూ.29,200, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని ,చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షలు, వైకల్యం కలిగిన వారికి రూ.5



లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆదివారాలు, జాతీయ, రాష్ట్ర సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 9వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే 9వ తేదీ నుంచి సమ్మె చేస్తామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘ నాయకులు రాష్ట్ర ఉప అధ్యక్షులు ఏ.స్ ఏసు బాబు, రాష్ట్ర కార్యదర్శి బి. ఏసయ్య రాజు, రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ సి. ప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్. ఏమ్. సాయి, కార్యదర్శిలు బి. బావాని కుమార్, కోశాధికారి. బి. శ్రీనివాస్ , బి. దుర్గ గణేష్ మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో అన్న క్యాంటీన్ లు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

### ఈవారం దాత ఇనప కోళ్ల సంజీవరావు

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం గండేపల్లి గ్రామానికి చెందిన ఇనప కోళ్ల సంజీవరావు ఆర్థిక సహాయంతో ఈవారం అన్న క్యాంటీన్ లో ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్, ఎస్వీఎస్ లు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ నేతృత్వంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ ఈ వారం గండేపల్లి గ్రామానికి చెందిన ఇనప కోళ్ల సంజీవరావు ఆర్థిక సాయంతో ఈ అన్నదానం నిర్వహించామని జగ్గంపేటలో అన్న క్యాంటీన్ ప్రభుత్వం ఏర్పాటు చేసే వరకు ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్



అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, బొల్లం రెడ్డి రామకృష్ణ, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, రాయి సాయి, కంటిపూడి రామయ్య, రెడ్డి సుబ్బారావు, నందిపాటి రాంబాబు, కోడూరి రమేష్, జీవి రమణ, ఎండి కాజా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

# ఆదాని, జగన్ లను వెంటనే అరెస్ట్ చేయాలి

## -యువజన కాంగ్రెస్ నేతల డిమాండ్




ప్రజాభూమి, హిందూపురంటౌన్

సౌర విద్యుత్ కొనుగోలులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆదాని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లను వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్చార్జి మమత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కరాజురామరాజు మాట్లాడుతూ, ఆదాని సౌర విద్యుత్ కొనుగోలులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రూ.1750 కోట్ల ముడుపులుగా చెల్లించారని దర్యాప్తు సంస్థలు బయట పెట్టయన్నారు. ఆదాని తన పోర్టుల ద్వారా ఆఫ్రికా వంటి దేశాలకు లక్ష మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఆరు నెలలు గడచినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు. సర్ ఛార్జ్ పేరుతో విద్యుత్ వినియోగదారులపై వందల కోట్ల భారం మోపారని, రాష్ట్రంలో యువత గంజాయి మత్తులో పడి తమ భవిష్యత్తును బుగ్గి చేసుకుంటున్నారని, దీనిపై ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని యువత సరైన దారిలో నడిచేలా చూడాలన్నారు. ఆదాని అక్రమాలు ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుపరం రాష్ట్రంలో మత్తు పదార్థాలను అరికట్టకపోతే యూత్ కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు సంపత్ కుమార్ ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు శ్యామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్ ఉపసంహరించుకోవాలి

## -హెచ్.ఎం. లపై పని ఒత్తిడి తగ్గించాలి

## -డీఈఓ కు విన్నవించిన హెచ్‌ఎంల సంఘం ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మడకశిర మండలం ఆమిదాలగొంది ప్రధానోపాధ్యాయులు డి.జాబేజ్ పై విధించిన సస్పెన్షన్ వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రతినిధులు సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ఆమిదాల గొంది ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చేతన్ కుమార్ ను విరామ సమయంలో సమీప బంధువు ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లి హత్య చేయడం జరిగిందన్నారు. ఈ విషయం తీవ్ర దురదృష్టకరమన్నారు. అయితే ఈ సంఘటనకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాబేజ్ ను బాధ్యుడిగా చేస్తూ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం తగదన్నారు. ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసే వారికి తీవ్ర పని ఒత్తిడి ఉందన్నారు. అన్ని పనులను ఒక ప్రధానోపాధ్యాయులే పర్యవేక్షణ చేయలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణతో పాటు అపార్ నమోదు, మధ్యాహ్న భోజన పథక పర్యవేక్షణ, పదవ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ పర్యవేక్షణ తదితర ఎన్నో పని ఒత్తిడిలా కారణంగా ప్రధానోపాధ్యాయులు ఏకాగ్రతను కోల్పోవాల్సి వస్తుందని వాపోయారు. దురదృష్టవశాత్తు జరిగిన సంఘటనలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకొని జాబేజ్ పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయడంతోపాటు ప్రధానోపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గించి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కేశవమూర్తి, నాగార్జునుడు, మనోజ్ కుమార్, సుబ్బారావు, కృపా సత్యరాజు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామివారికి సహస్ర ఘంటాభిషేకం....

ప్రజా భూమి,చంద్రగిరి:





స్వర్ణముఖి నది ఒడ్డున వెలసిన శ్రీ ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి వారికి పాడ్యమి నక్షత్రం పురస్కరించుకుని శాస్త్రోక్తంగా స్వామివారికి వేకువజావన ఘంటాభిషేకం నిర్వహించారు. సోమవారం మండలం పరిధిలోని తొండవాడ రుద్ర పాదాల ముక్కోటి. స్వామివారికి ఉదయం స్వర్ణముఖి తీరానికి వెళ్లి పవిత్ర నది జలాని ఘట్టాలతో అర్చకులు తీసుకొని వచ్చి స్వామివారికి అభిషేకం గావించి, విభూది అలంకరణ స్వామివారికి చేశారు . అనంతరం భక్తులను శ్రీ ఆనంద వల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించారు. మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొగిలి రఘురామిరెడ్డి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహా ఏర్పాటుకు సహకరించండి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని కలిసిన రెడ్డి సంఘు నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణం లో ఏర్పాటు చేస్తున్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి ఉయ్యాలవాడ ప్రతిమను రామ గోపాల్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని మన ప్రాంతంలో విగ్రహాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేయదలిచామని, పులివెందులలో పట్టణంలోని ఏదో ఒక కూడలి లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుం డా సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయలసీమ కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ గా 570 ఎకరాలతో భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధి చేయాలి

## విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట

అమరావతి లోని సచివాలయంలో మానవ వనరుల శాఖ మంత్రి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ ఏరియాలో ఎడ్యుకేషనల్ హబ్, స్కిల్ హబ్ గా ఆ ప్రాంతాన్ని తీసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నో జాతీయ అంతర్జాతీయ ట్రిబుల్ ఐటీ, ఎన్ఐటి, ఏఐఎం, ఎన్నో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి మన ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి నా చిన్న విన్నపం విన్నవించుకుంటున్నానని మెట్ట ప్రాంత ప్రజల ఆకాంక్ష నా 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవిత లక్ష్యం ఇక్కడ ఉన్న విద్యార్థులందరికీ ఒకే చోట కేజీ నుంచి పీజీ వరకు విద్యను



అందించాలని సంకల్పంతో గోకవరం మండలం భూపతి పాలెం వద్ద అత్యుత్తమ విద్యలన్నిటిని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ఎడ్యుకేషనల్ హబ్, స్కిల్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. 1962లో డాక్టర్ డి ఎస్ రాజు స్థాపించిన భారతీయ సాంస్కృతిక విద్యాపీఠం ట్రస్ట్ 171 ఎకరాల భూమిని సేకరించి అందులో విద్యాపీఠం ఏర్పాటు చేస్తే 1983లో అన్న నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విద్యాపీఠాన్ని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ మార్చడం జరిగిందని అక్కడే మరో 400 ఎకరాల పైచిలుకుఎసైడ్ హిల్ భూమి ఈ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయడానికి ప్రోత్సాహకరంగా ఉంది అని అన్నారు. అగ్రికల్చరల్, ఆర్టికల్చరల్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని, గ్రామీణ విద్యార్థులను ఇంజనీర్లుగా తీర్చిదిద్దడానికి ట్రిబుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేయాలని, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, డిగ్రీ, పీజీ పూర్తి చేసేందుకు పీజీ కాలేజ్ కూడా ఏర్పాటు చేయాలని వెటర్నరీ కాలేజీ కూడా ఏర్పాటు చేయాలని అదేవిధంగా నర్సింగ్ కాలేజ్ 50 పడకల ఆసుపత్రి, యువతకు టెక్నికల్ స్కిల్ అందించే స్కిల్ యూనివర్సిటీ అదేవిధంగా భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ పదో తరగతి నుండి ఇంటర్మీడియట్ కు క్వాలిఫై అయిందని దానితోపాటు నేను తెలిపిన ఇవన్నీ కూడా ఏర్పాటు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూర్చి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, స్కిల్ హబ్ నిర్మించాలని కోరానని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ తనయుడు జ్యోతుల అనీష్ నెహ్రూ, తదితరులు ఉన్నారు.

# కాలేయ వ్యాధిగ్రస్తుడైన చిన్నారికి దాతల చేయూత

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలోని, సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కూలి పనులు చేసుకునే నిరుపేద రఫీ దంప తులకు 10 నెలల కిందట మహమ్మద్ రియాజ్ అనే బాలుడు పుట్టుకతోనే కాలేయ వ్యాధితో జన్మించా డు.చిన్న వయసులోనే వ్యాధిని గుర్తించినవైద్యులు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించి అధునా తన వైద్యం అందిస్తే బాలుడు బ్రతికే అవకాశం ఉందని చెప్పడంతో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలైన రఫీ కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఈ విషయాన్ని మీడియా ద్వారా గుర్తించిన పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు అమ్మ సేవాసమితి అధ్యక్షుకు పూలరమేష్ బాబు వెంటనే స్పందించి,తన మిత్ర బృందం ద్వారా కొంత విరాళాలు



సేకరించి, అవ సరమైన వైద్య ఖర్చుల కొరకు 30వేలరూపాయలు సమీకరించారు. పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఒక కార్యాలయంలో దాతలు మహమ్మద్ రఫీ కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో , సాగర్ బాబు , పెద్ద వీరయ్య, దాతలు అల్లిపీరా , మల్లికార్జునరెడ్డి, నారాయణస్వామి, బాబా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం

## స్వామియే అయ్యప్ప,అయ్యప్ప స్వామియే శరణు ఘోషతో దద్దరిల్లిన పులివెందుల

## ఆకట్టుకున్న కేరళ వాయిద్యం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో 39 వ మండల పూజ మహో త్సవ కార్యక్రమాన్ని సమస్త అయ్యప్ప స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకంగా మండపాలను పుష్పాలతో అలంకరించి గణపతి,అయ్యప్ప స్వామి, సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి చిత్రపటాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఉదయం సుప్రభాతం, గణపతిహోమం ,ఉషపూజ నిర్వహిం చారు. మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయ అర్చకులు రుద్రా స్వామి, శివ స్వాములు అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప శరణాలతో పులివెందుల మారుమోగింది. అయ్యప్ప గీతాలు, భక్తుల భజనలు ఆలపించారు. మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్యస్వాములను దైవ సమానంగా భావించారు . 439 మంది మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్నె స్వాములు ఉదయం నుంచి ఉపవాస దీక్షతో అయ్యప్ప స్వామిని స్మరించు కుంటూ మహా మండల పూజా మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు మధ్యాహ్నం వెంకట రామ సుబ్బారెడ్డి, వరలక్ష్మి కుటుంబ సభ్యులు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమంలో పులివెందుల పట్టణం గిరి హోటల్ యజమాని లక్షా ఇరవై వేల రూపాయలకు వేలంపాటలో లడ్డును దక్కించుకున్నారు. అయ్య





ప్ప భక్తమండలి సభ్యులు ఆయనకు దుష్యాల్వాతో ఘనంగా సత్కరించారు. అలాగే గుమ్మడి కాయ వేలంపాటలో గుమ్మడికాయను 42 వేల రూపాయ లకు అరటికాయల వ్యాపారి దక్కించుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లుస్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహంతో గ్రామ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో కన్యస్వాములు కలశాలు చేత పట్టుకొని గ్రామోత్సవంలో స్వామియే శరణమయ్య ప్ప అంటూ శరణాలు పలుకుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే వివిధ వేషధారణలు, కేరళ వాయిద్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఈ అయ్యప్ప స్వామి మండల మహోత్స వానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.




# ఎస్టీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

## - మంత్రి నారా లోకేష్ కు విన్నపం

ప్రజాభూమి, వేంపల్లె

జిల్లాలోని ఎస్టీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మూడే రాజా నాయక్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు విన్నవించారు. సోమవారం విజయవాడలోని ప్రజాదర్బార్ లో మంత్రిని ఆయన కలిసి సమస్యల పట్ల వివరించారు. అలాగే జిల్లాలో ఉన్న ఆరు ఎస్టీ హాస్టళ్ల బాడుగ భవనాల్లో నడుస్తున్నాయని, విద్యార్థులు కూడా కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రికి క్లుప్తంగా వివరించారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రగతి టిడిపితోనే సాధ్యమని, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఇంచార్జి బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.

# టిడిపి కూటమి, వైకాపా దొందూ దొందే

## - ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## - ఏపీసీసీ మాజీ అధ్యక్షులు. డాక్టర్ సాకే శైలజానాథ్, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రంలో అధికారం లో వున్న టిడిపి కూటమి, ప్రతిపక్ష వైకాపా పార్టీ దొందూ దొందే అని మాజీ మంత్రి, ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్, రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి లు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ సూపర్ 6 హామీ లు ఫ్లాప్ అయ్యాయని తెలిపారు. బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదు, తల్లికి వందనం నిల్, అన్నదాత సుఖీ భవ పథకం – అన్న దాత దుఃఖీభవా పథకంగా తయారైందని అన్నారు. ఆడబిడ్డ నిధి అడ్రస్ లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. మండలానికి 4 మద్యం షాపులు, 40 బెల్టు షాపులుగా మద్యం పాలసీ తయారయింది. రాష్ట్రం అనారోగ్య ఆంధ్ర ప్రదేశ్ అయింది.



శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల కు నేషనల్ మెడికల్ కమీషన్ 50 ఎంబీబీఎస్ సీట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్దని చెప్పడం సిగ్గుచేటు అని రాయలసీమపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టినట్లుందని శైలజానాథ్, తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని వారు అన్నారు. ఈ మీడియా సమావేశంలో ధృవకుమార్ రెడ్డి, నజీర్, డాక్టర్ రిత్విక్ గణేష్, డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అనిల్ కుమార్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, సాయి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఆరుసెర్ల సుబ్బ రాయుడు, బద్రి, రవి, రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తీరికలేని పనుల్లో తలమునకలైన హెూంమంత్రి వంగలపూడి అనిత

ప్రజా భూమి ప్రతినిధి విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీలో ఉన్న ఫేమస్ వైజాగ్స్ దమ్ టీ స్టాల్ ని విజిట్ చేసి సర్ ప్రైజ్ ఇచ్చారు. "ఇక్కడ చాయ్ చాలా బావుంటుందంట కదా"? అంటూ ఆమె సరదాగా నిర్వాహకులతో ముచ్చటించారు. కంచు పాత్రలో చిన్న కుండలో ప్రత్యేకంగా చేసే 'టీ' తయారీ విధానాన్ని పరిశీలించారు హెూంమంత్రి.అనుకోని అతిథిలా వచ్చిన హెూంమంత్రికి నిర్వాహకులు థాంక్స్ చెప్పారు.



# పిల్లలు ఆరోగ్యం దేశావికాసానికి సౌభాగ్యం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బీ హెచ్ ఆర్ ప్రాథమిక జూనియర్ హైస్కూల్లో సోమవారం ప్రాంగణంలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు స్కూల్ విద్యార్థులకు పిల్లలకి రక్తనమూనాలు పరీక్షలు మరియు బాడీ కొలతలు హెడ్ కొలతలు తీసుకోవడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమంలో ఇప్పుడున్న వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంఖ్యను రాక కోసమే ఈ మంచి కార్యక్రమం విద్యార్థులు యొక్క ఆరోగ్యం ప్రగతి రక్తములాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం కోసం పరీక్షించడం జరుగుతుందిఈ ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రామకృష్ణ 15 వార్డు కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు పదవ వార్డ్ కౌన్సిలర్ అన్నవరపు నగేష్ మన ఊరు మన బాధ్య స్వచ్ఛంద సంస్థ జాయింట్ సెక్రెటరీ కొండేపూడి శంకర్రావు ఏసు పాదం స్కూల్ విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ నాలం స్వామి తదితరులు పాల్గొన్నారు

# పీజీఆర్ఎస్ కు 308 అర్జీలు..

**- పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి నిర్ణయిత గడువులోగా పరిష్కరించాలి. జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినకాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

ప్రజాభూమి, కాకినాడ



ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో(పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావుబీ సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి ఇతర అధికారులతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-308 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు అందిన వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతగా ఉపాధి హామీ పథకం పనులు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీలకు జాతీయ ఉపాధి హామీ పథకం ఆసరాగా నిలుస్తాయి

## మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు ఆసరాగా నిలుస్తున్నాయని ఆయా నిధులతో చేపట్టే పనులు నాణ్యతగా జరగడానికి ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే పనులు నాణ్యతగా ఉండేందుకు విజిలెన్స్ తో పాటు అంబుడ్స్ మెన్, క్వాలిటీ కంట్రోల్ వంటి విభాగాలతో అజమాయిషీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వివిధ పథకాలతో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులలో అవినీతి, అవకతవకలకు చెక్ పెట్టేందుకు ఇటువంటి చర్యలు అవసరం అన్నారు. ఆర్థిక సంఘం నిధులు, పంచాయతీరాజ్ సంస్థలు చేపట్టే పనులన్నిటికీ జవాబిదారుతనం పెంచేందుకు ఆయా వ్యవస్థలను వినియోగించాలని అడబాల కోరారు.

# శబరిమలై సన్నిధానానికి బయలుదేరిన ఉద్దండపురం అయ్యప్ప స్వాములు

ప్రజా భూమి నక్కపల్లి



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురంగామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద సూర్నీడి గంగాధర్,మామిడి నాగేశ్వరరావు,సూర్నీడి రాజా,సూర్నీడి అయ్యప్ప స్వామి,వీరంరెడ్డి రమేష్,తుమ్మల ఈశ్వరరావు స్వాములతో పాటు పలువురు భక్తులు నలభై ఒక్క రోజుల దీక్ష పూర్తి చంటి గురుస్వామి,ప్రకాష్ గురుస్వామి, వెలంశెట్టి శ్రీను,ఆదినారాయణ గురుస్వామిలచే భక్తి శ్రద్దలతో ఇరుముడి కట్టుకొని శబరిమలై సన్నిధానానికి బయలుదేరారు.41 రోజుల పాటు వైభవంగా పూజా కార్యక్రమాలు,అభిషేకాలు,పడి పూజ చేయడంతో పాటు గ్రామంలో ఉన్న స్వాములందరీ కలిపి కన్నుల పండుగగా లక్ష బిళ్వార్చన పూజా కార్యక్రమం నియమ నిష్టలతో భక్తిశ్రద్ధలతో చేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప మాలధారణ స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు.ఇరుముడి కట్టుకొని శబరిమలై సన్నిధానానికి బయలుదేరిన అయ్యప్ప భక్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు,భక్తులు,అయ్యప్ప స్వామి అభిమానులు అధిక సంఖ్యలో హాజర్వడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.


# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన**

**అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికిఅదనపు కమిషనర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఎనిమిది మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను ఆధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ కే టి సుధాకర్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 36 వరకు అర్జీలు అందాయి. వాటిపై అదనపు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎస్ఈ కామేశ్వరరావు, మేనేజర్ శిరీష్, అకౌంటెంట్ సత్యనారాయణ, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పి జి ఆర్ ఎస్ )లో వచ్చిన అర్జీలను నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించాలి

**ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు పెండింగ్ ఉండరాదని, రీ ఓపెన్ కారాదు.**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు నుంచి126 అర్జీలను స్వీకరించాం..**

**.. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ పి. ప్రశాంతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ పి. ప్రశాంతి 126 అర్జీలను జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, వీఆర్వో సీతారామమూర్తి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారం వారం సమీక్షిస్తున్నారన్నారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్, పంచాయితీ రాజ్ శాఖలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు రావడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్జీదారుల సమస్యలకు నాణ్యతతో కూడిన విధంగా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు పెండింగ్ ఉండరాదని, రీ ఓపెన్ కారాదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కు జిల్లా అధికారులు వచ్చే ముందు శాఖా పరంగా పెండింగులో ఉన్న అర్జీల వివరాలను నివేదిక రూపంలో అందింస్తే వాటిని ఎందుకు పరిష్కరించలేదన్న అంశంపై ర్యాండమ్ వారి సమీక్షించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 5వ తేదీ ఉమ్మడి తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యుల పోలింగ్ ప్రక్రియకు అన్ని మండల కేంద్రాల్లో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. అదే రోజు (డిసెంబర్ 5వ తేదీన) జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించే నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు సజావుగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఈ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ, స్కిల్ డెవలప్మెంట్, పశుగణన, పి ఎం ఈ వై 2.0 , లబ్ధిదారులు గుర్తింపు వంటి సర్వేలు నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయి అధికారులు అందరూ ఆయా మండలాల్లోనే అందుబాటు లో ఉండి కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు నుంచి126 అర్జీలను స్వీకరించామన్నారు. ఇందులో ఆన్ లైన్ ద్వారా125 ఆఫ్ లైన్ ద్వారా ఒక్క అర్జీ వచ్చాయన్నారు. ఆయా శాఖల వారి వచ్చిన అర్జీల వివరాలు:-

రెవెన్యూ..62, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి.. 13,హోమ్..16,వ్యవసాయం మరియు సహకారం..9,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్..9, జల వనరులు..6, మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్లు శాఖ..3, ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం.3, పరిశ్రమలు మరియు వాణిజ్యం.1, హౌసింగ్..1, పశుసంవర్ధక శాఖ..1, మానవ వనరులు (ఉన్నత విద్య)..1 మొత్తం 126 అర్జీలు రావడం జరిగిందని పేర్కొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ రామారావుపేట,సూర్యారావు పేట ప్రఖండలో భగవద్గీత కంఠస్థ పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



విశ్వహిందూ పరిషత్ రామారావు పేట సూర్యారావు పేట ప్రఖండ అధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ లో భగవద్గీత 11 వ అధ్యాయం విశ్వ రూప సందర్శన యోగం పై కంఠస్థ పోటీలు నేడు విజయ వంతంగా జరిగాయి అని రామారావు పేట సూర్యారావు పేట ప్రఖండ ఇన్చార్జి లు శ్రీకృష్ణ వాణి,ఉదయ భానోజి రావు లు అన్నారు.వివిధ పాఠశాలల నుండి సుమారు 130 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు.విజేతలకు మె మెంటో లు ప్రశంసాపత్రం లు అంద జేసామన్నారు.వి. హెచ్.పి.జిల్లా అధ్యక్షులు రాజమహంతి రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ వి. హెచ్.పి అధ్వర్యంలో ప్రతిఏటా ఈ పోటీలు ప్రఖండ మరియు జిల్లాస్థాయిలో నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు కి ఎంపిక చేస్తున్నామన్నారు. జగన్నాధపురం ప్రఖండ సామా పబ్లిక్ స్కూల్ లో డిసెంబర్ 8వ తేదీన జరుగుతుంది శ్రీరామకృష్ణా పబ్లిక్ స్కూల్ లో జిల్లాస్థాయి పోటీలుడిసెంబర్ 15 న జరుగుతుందని భానోజీరావు అన్నారు. .పట్నాయక్ మాట్లాడుతూ జనవరి 5 న విజయవాడలో హైందవ శంఖారావం సభకు హిందువులు అందరూ మద్దతు పలకాలని పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా అధికసంఖ్యలో హిందూ సభ్యుల సుమారు ఒక కోటి పేర్లు రిజిస్ట్రేషన్ జరుగుతాయన్నారు.దీనికి హిందూ బంధువు లందరూ మద్దతు పలకాలని అన్నారు. కరపత్రాలు మీద క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయించి అందరిచే మద్దతుగా రిజిస్ట్రేషన్ లు చేయించారు. భగవద్గీత ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంచుకోవచ్చు అని పట్నాయక్ అన్నారు.గరిమెళ్ళ అన్నపూర్ణ య్య శర్మ మాట్లాడుతూ పిల్లలు పెద్దలు అందరిలో సంస్కారాన్ని నింపుతుంది భగవద్గీత అన్నారు .మద్దూరి శ్రీరామ చంద్రమూర్తి విజేతలకు సర్టిఫికేట్ లు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీకృష్ణ వాని,శ్రీదేవి,లక్ష్మణ శాస్త్రి,దుర్గాప్రసాద్, గరికిపాటి మస్తారు,,రవిశంకర్ పట్నాయక్,లక్ష్మణశాస్త్రి, ఎన్.సునీత వ్యవహరించారు .కార్యక్రమం లో ఉదయ భానోజి రావు , గోవిందరాజు, రత్నప్రసాద్ ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.విజేతలుగా ఎల్.కే.జీ నుండి 3వ తరగతి విభాగం లో జీ.మనికేష్,బి.వి.ఎన్.సిద్దార్థ, డి.అతిథి,ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు పొందారు 4నుండి 7వతరగతి విభాగం కే.నీలిమ, ఎస్.కే. వింద్యావాసినీ,కే.మౌక్తిక, ,మరియు 8నుంచి 10వతరగతి విభాగం లో వి.ప్రశంస వర్మ,ఎస్.తేజస్విని, డి. హెచ్ ఎస్ ఎన్ రిత్విక్, మహిళా విభాగం లో జీ శ్రావణి,బి.లక్ష్మి ప్రసన్న,కే.సుమ,,ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందారు.పురుషుల విభాగం లో ఎం.వి.వి.భాను శంకర్ జిల్లాస్థాయి కి ఎంపిక చేయబడ్డారు .

# మూసేసిన పరిశ్రమను తెరిపించాలని కార్మికుల కలక్టరేట్ వద్ద ధర్నా

**ఇంటర్ స్నాక్ క్యాష్యు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ముడిసరుకు కొరత అబద్ధం - కార్మికులు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఏలేశ్వరం మండలం చిన్నంపేట ఇంటర్ స్నాక్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని, అనుమతులు లేకుండా మూసివేతకు పాల్పడిన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వమే పరిశ్రమను స్వాధీనం చేసుకుని నడపాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద సోమవారం కార్మికుల ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎల్పి వాసుదేవరావు కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, వర్కింగ్ కమిటీ మెంబర్ రొంగల ఈశ్వరరావు, పరిశ్రమ నాయకులు అనిశెట్టి వీరబాబు మాట్లాడుతూ410 మంది పనిచేసే పరిశ్రమను ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్టవ్యతిరేక మూసివేతకు పాల్పడుతుంటే జిల్లా అధికారి యంత్రాంగం చూస్తూ ఎలా ఉరుకుంటున్నారని ప్రశ్నించారు. మెట్ట ప్రాంతంలోని కేరళ, ఆంధ్ర యాజమాన్యాలలోని జీడిపిక్కల పరిశ్రమలు 95 శాతం నడుస్తున్నప్పుడు, ముడి సరుకు లేదనే అబద్ధపు కారణంతో ఇంటర్ స్నాక్ క్యాష్యు పరిశ్రమను మూసివేయడం తగదన్నారు. స్థానిక కార్మికులను తొలగించి వలస కార్మికులతో తక్కువ వేతనాలతో పని చేయించుకోవచ్చనే లాభాపేక్షతోనే పరిశ్రమ మూసివేతకు యాజమాన్యం పాల్పడిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తూ 25 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని ప్రచారం చేస్తున్న దానికి భిన్నంగా స్థానిక పరిశ్రమలు మూసి వేయడంతో వేలాది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం కలగజేసుకొని అనుమతులు లేకుండా మూసేసిన ఇంట్రస్నాక్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని తెరిపించి 410 మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కె.చక్రధర్, జయ, చంటి, సత్య, భాగ్యలక్ష్మి, గోవింద్, ధర్మజి, శివాలక్ష్మి, గోడగాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# : ఒక వ్యక్తి కోసం కాకినాడ పోర్టును దెబ్బ తీయవద్దు

**30 వేల కార్మికులును రోడ్డున పడవేయొద్దు**

**ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచండి**

**పిడిఎస్ బియ్యం దొంగలను అరెస్టు చేయండి**

**కాకినాడ పోర్టు అక్రమాలు జరిగితే సిబిఐ విచారణ చేయండి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి సిపిఐ బహిరంగ లేఖ**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ పోర్ట్ లో అక్రమాలు జరుగుతున్నాయని ఒక మాజీ ప్రజాప్రతినిధి జోక్యం ఉందని సాకుతో కాకినాడ పోర్టును దిగజార్చు వద్దని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ కి కోరారు

సోమవారం ఉదయం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు కాకినాడ పోర్టుకు చారిత్రాత్మక చరిత్ర ఉందని 200 సంవత్సరాల క్రితమే కాకినాడ పోర్టు ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు 1995 సంవత్సరం నుండి బియ్యం ఎగుమతులు ప్రారంభించారన్నారు ఈ పోర్టు నమ్ముకుని 30 వేల మంది కార్మికులు బతుకుతున్నారని అన్నారు గత వైసిపి ప్రభుత్వం లో పిడిస్ బియ్యం ఆఫ్రికా దేశాలకు తరలి వెళ్లాయని మాజీ ప్రజాప్రతినిధి చేతుల్లో ఇవన్నీ సాగాయని మీ ఆరోపణలు నిజమైతే మీరు రాష్ట్రంలో కేంద్రంలో మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి వెంటనే సిబిఐ విచారణకు కోరి వెంటనే ఆయా దోషులను అరెస్టు చేయాలని మధు కోరారు ఈ కాకినాడ ఎంకరేజ్ పోర్టును అభివృద్ధి చేయడానికి గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కాకినాడ ప్రతినిధులు ఎంతగానో కృషి చేశారని ఆయన తెలిపారు ఈరోజు మీరు కొత్తగా వచ్చి పూర్తిగా అవగాహన చేసుకోకుండా రాజకీయ అవసరాల కోసం ఏవేవో మాటలు మాట్లాడుతున్నారని ఇది సరైనది కాదని మధు పేర్కొన్నారు

ఈరోజు మీకు నిజంగా అవకతవకలు పిడిఎస్ బియ్యం ఎగుమతి జరుగుతుంటే ముందుగానే గొడన్ లో చెక్ చేయాలని రైస్ మిల్లల్లో సీసీ కెమెరాలు పెట్టి పూర్తిగా నిఘా ఉంచాలని మధు కోరారు మీరు పోర్టు ఎంట్రన్స్ లో చెక్ పోస్ట్ పెట్టడం వల్ల 7 గంటల్లో చేసి లోడింగ్ ఈరోజు మూడు రోజులు పడుతుందని దీనివల్ల కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని మధు తెలిపారు కాకినాడ పోర్ట్ లో చొరబాటి దారులు గంజాయి మత్తు పదార్థాలు ఉగ్రవాదులు వస్తున్నారని మీరు చెప్పడం సింగం సినిమాను తలపిస్తుందని మధు అన్నారు నిరంతరం పోర్ట్ గార్డ్స్, నేవీ పహారాలు పోర్ట్ నడుస్తుందని అది మీకు తెలియదా అని ఆయన గుర్తు చేశారు ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరిచి పూర్తిగా నిఘా పెడితే ఈ బియ్యం అక్రమాలు ఉండమని ఆయన గుర్తు చేశారు బియ్యం ఎవరు అమ్ముతున్నారు ?ఎవరు కొంటున్నారు ?మధ్యలో బ్రోకర్ ఎవరు అనేదానిపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి ప్రజల పేదల బియ్యం దొంగలను అరెస్టు చేస్తే సిపిఐ తో పాటు అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు స్వాగతిస్తారని మధు కోరారు అంతేగాని రాజకీయ స్వార్థ అవసరాల కోసం కాకినాడ పోర్ట్ పై విషప్రచారం చేయడం మంచిది కాదని మధు అన్నారు మీరు చేస్తున్న గోల వల్ల కాకినాడ పోర్టుకు రావలసిన ఎగుమతులు గుజరాత్ రాష్ట్రం కాండ్ల పోర్టుకు తరలి వెళ్తుందని ఇప్పటికే విశాఖ గంగవరం పోర్టుకు బియ్యం లారీలు తరలి వెళ్తున్నాయని దీంతో కాకినాడ కార్మికులకు పని లేకుండా పోతుందని ఆయన గుర్తు చేశారు మొన్న మీరు పోర్ట్ లో పట్టుకున్న బియ్యం అంతకుముందే జిల్లా కలెక్టర్ గారు వెళ్లి చూశారని దానిమీద ప్రకటన ఇచ్చారని మరలా మీరు వచ్చి మీరే పట్టుకున్నట్లు యాక్టింగ్ చేశారని ఇది కరెక్ట్ కాదని మీరు ప్రభుత్వంలో ఉండి ఈ పాత్ర చేయడం సరేంది కాదన్నారు కాకినాడ పోర్టును తరచూ కించపరచవద్దని తప్పు జరిగితే సిబిఐ విచారణ చేసి బియ్యం దొంగలను అరెస్టు చేస్తే సిపిఐ మీకు అభినందన సభ ఏర్పాటు చేస్తుందని మధు తెలిపారు ఇంకా ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి



## ఏపీజీబీని తరలించవద్దని తాసిల్దార్ రమణమ్మ కు వినతి

### రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం సురేష్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో ఉన్న ఏపీజీబీని తరలించవద్దని ఒంటిమిట్ట ఎమ్మార్వో రమణమ్మ గారికి సోమవారం నాడు వినతి పత్రం అందిస్తున్న రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం రమేష్ బాబు నగర కమిటీ సభ్యులు ఎం రవి ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం ఇప్పటికే చాలా ఏళ్లగా వెనకబడి ఉందని అభివృద్ధిని చేయకపోగా ఉన్న సంస్థలను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది వివక్ష చూపడమేనని వారు అన్నారు అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తామని మాట చెప్పడమే తప్ప ఆచరణలో చూపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అసెంబ్లీ సమావేశాల్లో కూడా రాయలసీమ ప్రాంతం గురించి రాయలసీమ ప్రాంత ఎమ్మెల్యేలు గానీ ఎంపీలు కానీ చర్చించకపోవడం దారుణం అన్నారు దానితో పాటు ఇంకొక దరిద్రం ఏమంటే అపోజిషన్లో ఉన్న వైసిపి పార్టీ దీనిపై మాట్లాడకపోవడం చూస్తుంటే రాయలసీమ పట్ల ఎంత ప్రేమాభిమానాలు ఉన్నాయో ప్రజలందరికీ అర్థమవుతుందని వారు అన్నారు అంతేకాదు ఇరు పార్టీలు కూడా రెండు రాళ్ల లాంటివని తలపగలడానికి కి ఏరాయి అయితే ఏముంది అన్న విధంగా పరిపాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు ఇప్పటికైనా రాయలసీమ ఎంపీ ఎమ్మెల్యే లు ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోవాలని రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో ఉన్న ఏపీజీబీని తరలించవద్దని రాయలసీమ ఎంపీ ఎమ్మెల్యేలు ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోవాలని లేక పోతే చరిత్రలో రాయలసీమ కోసం ఏమి చేయని రాజకీయ నాయకుల లిస్టు లో మీ అందరి పేర్లు లికించ పడతాయని అయన హెచ్చరించ్చారుచేసుకోవాలని లేక పోతే చరిత్రలో రాయలసీమ కోసం ఏమి చేయని రాజకీయ నాయకులలిస్టులో మీఅందరి పేర్లులికించ పడతాయని అయన హెచ్చరించ్చారు.

## నిరుపేద చిన్నక్క కుటుంబానికి చేయూత

### మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలంలోని మాధవరం-1గ్రామం, ఎస్సీ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నక్క (53) కొద్దిరోజుల క్రితం తమ ఆరోగ్య రిత్య కాలు చెయ్యి పడిపోవడంతో మంచానికే పరిమితం అయింది భర్త కదిరయ్య ఇద్దరు ఆలయాల వద్ద యాచిస్తూ జీవనం సాగిస్తూ ఉండేవారు ఈ విషయం తెలుసుకున్న"మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ"చైర్మన్ రవిశంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఆ కుటుంబానికి భరోసా ఇస్తూ మానవత్వంతో స్పందించి12 వేల రూపాయలు విరాళాలు సేకరించి అందులో కుటుంబ పోషణ నిమిత్తం 5,500రూ, దినసరి వస్తువులకు మిగతా డబ్బులు మందులు కొనుగోలుకు కుటుంబ సభ్యులకు అందించారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రవిశంకర్ మాట్లాడుతూ దాతలు ఎవరైనా ముందుకొచ్చి నిరుపేద కుటుంబాన్ని అండగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పుత్త శ్రీనివాసులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## స్వాములోరికి మధ్యాహ్న భోజన (భిక్ష)సదుపాయం

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక శ్రీ గురు ఆంజనేయ రైసమిల్ యజమాని గురప్ప ఆధ్వర్యంలో మండలంలోని 350మంది అయ్యప్ప స్వామి భక్తులకు మధ్యాహ్నం బిక్షను ఏర్పాటు చేసారు. ఉదయం నుండి మొదలైన భక్తులందరూ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలలో ధూప దీప నైవైద్యాలతో అయ్యప్ప స్వామి పాటలతో ఆ ప్రాంతమంతా సందడిగా సాగింది. అనంతరం మధ్యాహ్నం భోజనా కార్యక్రమాలు పాల్గొని బిక్ష ఏర్పాటుచేసిన దాతైన గురప్ప స్వామి దంపతులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో నారాయణ యాదవ్, ఓబులేసు యాదవ్, షరీఫ్ పాల్గొన్నారు.

## లంక మల్ల అడవుల్లో నుండి జాలువారుతున్న నీరు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలంలోని కపర్దీశ్వర కోనలో వర్షాల కారణంగా గుండాలలో కొండా కోనల్లో జలపాతమై ప్రవహిస్తున్న వర్షపు నీరు, లంకమల్ల అడవుల్లో జలజారిన నీరుగా ప్రవహిస్తూ శివ భక్తులకు ఆకట్టుకున్నాయి ఆలయ పూజారి ఈశ్వరయ్య సోమవారం మాట్లాడుతూ స్వామి వారి కోన నుండి లంక మల్ల, నిత్యపూజేశ్వర, గోపాల స్వామి సన్నిధానానికి కొండ ప్రాంతం నుండి రహదారి కలదని వర్షాల కారణంగా జలపాతంగా వస్తున్న వర్షపు నీరు భక్తులకు ఆకట్టుకున్నాయని ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన అన్నారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## ఉద్యానవన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజా భూమి ఒంటిమిట్ట:






ఒంటిమిట్ట మండల సాలాబాదు గ్రామ పొలాలలో సోమవారం సాయంత్రం గ్రామపరిధిలోని ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ప్రభావం.. పంటలపై ఎలావుందనే విషయమై.. జిల్లా వ్యవసాయ ఉద్యాన అధికారులతో కలిసి.. పసుపు, సంపెంగ పంటలను పరిశీలించి.. వ్యవసాయ అధికారులు, రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్.మండలంలో పడిపరిశ్రమ వివరాలను, గ్రామంలో ప్రధానంగా పండించే పంటలు, వ్యవసాయ మార్కెటింగ్ అవకాశాలను రైతులతో అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్న కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు.పాల్గొన్నారు.

## గణిత బ్రహ్మ సంజీవరాయ శర్మకు పద్మశ్రీ అవార్డును కేంద్రం ప్రకటించాలి

### మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




జన్మత అందుడు. గణిత బ్రహ్మగా పేరొందిన లక్కో జి సంజీవరాయ శర్మ వర్థంతి. నేడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణిత మేధావి విశ్వబ్రాహ్మణ కులము లో పుట్టిన అపరబ్రహ్మ. పేరు గాంచారు. కానీ ఆయన ప్రతిభ.ఈనాటి తరానికి తెలియదు ఆనాటి ప్రభుత్వాలు కూడా శర్మ ప్రతిభను పూర్తిస్థాయిలో గుర్తించకపోవడం చాలా బాధాకరం అందువల్ల శర్మ గురించి నాకు తెలిసిన మేరకు తెలియజేస్తున్నాను మా తండ్రిగారు స్వగ్రామం కల్లూరు అక్కడే జన్మించడం మా జేజి నాయన పోతిరెడ్డి తిప్పారెడ్డి పోరుమామిళ్ళకు దత్తుకు రావడం.మాకు అక్కడ ఇక్కడ ఇల్లు భూములు.ఉండేవి. శర్మ ని చిన్నతనం నుండే.చూసే వాడిని. నేనుఎక్కువ స్కూల్ సెలవుల్లోకల్లూరు లోనే ఎక్కువ కాలం.గడిపే వారము . శర్మ కుమారుడు సుబ్బరాయుడు మాతోకలసి ఆటలు ఆడే వారం. అని.పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు ఏపీ. అన్నారు.

కడప జిల్లా కు చెందిన లక్కోజు సంజీవరాయ శర్మ 1907 డిసెంబర్ నెల 22.తేదీన ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామంలో జన్మించారు పుట్టుకతోనే అంధుడుగా జన్మించారు శర్మ తల్లిదండ్రులు నాగమ్మ. పెద్ద పుల్లయ్య చారి. వీరికి ఏడు మంది సంతానం లో ఇతను ఒక్కడే ఒక మగ పిల్లవాడు . చిన్నతనములోనే తండ్రి మరణించడం తల్లి పెంచడం జరిగింది. ఆ రోజుల్లో బ్రెయిలీ లిపి. కానీ కళ్ళు లేని వారికి. చేరదీసే వ్యవస్థలు. కానీ లేవు శర్మ స్కూలుకు పోలేదు వాళ్ల అక్క .స్కూల్ లోచెప్పిన పాఠాలు వాళ్ళ అక్క ద్వారా తెలుసుకొని గణితం బాగా రాణించారు. అందులో అపార జ్ఞానాన్ని సాధించారు. పల్లెల్లో రైతులకు ధాన్యం ధర భూమికొలతలు తదితర అంశాలను సంజీవ రాయి శర్మ క్షణాల్లో చెప్పేవారు రైతులు ఈ సహాయా నికి గాను. ధాన్యం . డబ్బులు ఇచ్చేవారు. శర్మకి 19 వయసులో వివాహం అయినది అప్పట్లో ఆయన భార్య వయసు 9 సంవత్సరాలు ఆయనకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలిగారు. సాహిత్యంలో కవులు అవధానాలు చేయడం తెలిసిందే కానీ గణితంలో కూడా అవధానం ఉంది అని శర్మ అవధానం లు చేయడం దిట్టగా మారారు. పుట్టిన తేదీ. సమయము. ప్రదేశము చెప్పగానే ఆయన దానికి సంబంధించిన వార. నక్షత్ర. యోగ కారణాలు వెంటనే చెప్పేవారు. దానితోపాటు . జాతకాన్ని కూడా తెలిపేవారు అలా ఆయన దేశవ్యాప్తంగా 6, గణిత అవధానాలు చేశారు ప్రపంచంలోనే గణితం శాస్త్ర. విషయంలో బెంగళూరుకు చెందిన శకుంతలాదేవి కంప్యూటర్ ను ఓడించడం జరిగిందని. శకుంతలా దేవి ఆయన ప్రతిభను కొనియాడారు. అమెరికా లోని తెలుగువారు శర్మని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది .కానీ వీసా .సమస్యల వల్ల పోలేకపోవడం జరిగింది.1959 లో నాటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ ఢిల్లీలో లక్కోజి సంజీవరాయి శర్మతో గణిత అవధానాన్ని ఏర్పాటు చేయించి వినిపించారు.ఆ కార్యక్రమానికి అప్పటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కూడా హాజరు కావడం జరిగింది. 19 28 సంవత్సరం. నవంబర్ 15 న .నంద్యాల్లో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభలో ప్రధాన ఆకర్షణంగా నిలిచి వందలాది ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. 1966 డిసెంబర్ 7వ తేదీన హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో గణిత.శాస్త్రంలో అవధానం. చేశారు అనేక ప్రశ్నలకు క్షణాల్లో సమాధానం చెప్పడం జరిగింది అక్కడ శర్మని ఘనంగా సన్మానించడం జరిగింది. ఆనాడు బ్రిటిష్ వైస్రాయ్.శర్మ మా దేశంలో పుట్టి ఉంటే దేశం నడిబొడ్డున ఈయన విగ్రహం పెట్టి గుర్తుంచుకునే వారమని ఆయన అన్నారు.19 69 సంవత్సరంలో.కంచి కామకోటి పీఠాధిపతి చంద్రశేఖర సరస్వతి స్వామి శర్మ వయోలిన్ విని. శర్మని శ్రీకాళహస్తి దేవస్థానం లో వయోలిన్ విద్వాన్సునిగా నియమించడం జరిగింది.1997 డిసెంబర్ రెండవ తేదీన హైదరాబాదులోని కుమారుని ఇంటి వద్ద చనిపోవడం జరిగింది. ప్రపంచంలోనే గణిత శాస్త్రంలో ఇంతటి గొప్ప వ్యక్తి ఇంతవరకు లేరు ప్రపంచంలోనే గణిత శాస్త్ర. మేధావులు ఎంతో ప్రశంసించారు. బడికి పోకపోయినా ఇంత మేధాశక్తి సంపాదించడం మన తెలుగు వాణిగా యావత్ తెలుగు ప్రజలందరూ గర్వపడాలని. ఆయన వయోలిన్ అంటే చిన్నప్పటినుండి ఇష్టం అందుకే ఆయన . శ్రీకాళహస్తి దేవస్థానం నుండి ఎక్కువ కాలం గడిపారు. కానీ ఆయన ప్రతిభను. రాష్ట్ర ప్రభుత్వాలు కానీ కేంద్ర ప్రభుత్వం కానీ తగినంత గుర్తింపు రాలేదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ. అవార్డు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఆయన గుర్తుండే విధంగా ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఈనాటితరాలవారికి ఆయన ప్రతిభను గుర్తుండే విధంగా ప్రభుత్వం చేయాలని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు పంచాయతీరాజ్ అండ్ డెవలప్మెంట్ పేర్కొన్నారు.

## పేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఏపీజీఎస్,దళితకుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్,దళిత డప్పు కళాకారుల సంఘం డీడీకేఎస్ ఆధ్వర్యంలో పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని 8 మండలాల్లోని సాగుభూమికి అర్హులైన సుమారు 500 మంది అర్జీదారులతో చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ. పాలక ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచి అర్హులైన పేదలకు రెండు ఎకరాల సాగు భూమి కేటాయించడానికి నిరాకరిస్తూ ఏ పార్టీ అధికారంలో ఉన్న అధికారులు అధికార పార్టీ నేతల మాటున డీకేటి మాఫియాకు విలువైన ప్రభుత్వ వంక,వాగు, రస్తా, చెరువు, అసైన్డ్ , దేవాదాయ,ఇనాం,వక్ఫ్ ,భూములను కట్టబెట్టి కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న నేపథ్యంలో అర్హులైన ఎస్ టి ఎస్ సి బి సి మైనారిటీ పేదలం దరికీ రెండు ఎకరాల సాగు భూమి మంజూరు చేయాలని వారు పులివెందుల ప్రాంతంలోని మాట్లాడుతూ గతంలో పోరాడి సాధించుకున్న ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అడుగడుగునా పుల్లంగించబడుతోంది గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన రీ సర్వే 22 ఏ చట్ట సవరణ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవసాయ కూలీల చేతుల ఉన్న భూములు కోల్పోయి ఒక్క ఎకరా భూమి కూడా పేదల చేతిలో మిగలదని బడుగు బలహీనవర్గాల పైన రాజకీయ ఆర్థిక సామాజిక వివక్ష చూపిస్తున్న పాలక ప్రభుత్వాలకు బుద్ధి రావాలంటే పోరాటమే శరణ్యమని పిలుపు నిచ్చారు కడప జిల్లాలో ఉన్నటువంటి నాలుగు రెవిన్యూ డివిజన్ల పరిధిలో దశలవారి ఉద్యమంగా ఆయా డివిజన్లో ఉన్న అర్హులైన పేదల జాబితాను సిద్ధం చేయడానికి పార్టీల అధికారానికి బానిసలై వద్దు నిద్రలో ఉన్న అధికారులను తట్టిలేపడానికి ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇప్పటి కైనా అధికారులు మేల్కొని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో అర్హులైన పేదల జాబితా సిద్ధం చేయాల ని సిద్ధం చేసిన జాబితాలను అసైన్డ్ కమిటీకి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు అలా లేని పక్షంలో ఈ జిల్లాలోని అర్హులైన సంఘటితం చేసి పెద్ద ఎత్తున కడప కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె మునయ్య, దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసీ బాదుల్లా,పి చంద్ర శేఖర్, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, భాష, ఇమ్మానుయేలు, విద్యార్థి సంఘ నాయకులు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### - నలుగురికి తీవ్ర గాయాలుఆటోను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

### - అతివేగమే ప్రమాదానికి కారణం



ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలం కాలువ కట్ట, రామిరెడ్డి కుంట సమీపంలో ఆటోను ఢీకొన్న ఆర్వీటి ప్రైవేట్ ట్రావెల్స్ ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నుండి నాగార్జునసాగర్ మీదుగా పోరుమామిళ్లకు వస్తున్న ఆర్వేటీ బస్సు సోమవారం ఉదయం ముందు వెళ్తున్న ఆటోని ఢీకొట్టడంతో ఆటోలో వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతిచెందిన వారు రామేశ్వరం గ్రామానికి చెందిన రోశయ్య 55, అక్కల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్బయ్య ఆచారి 65నలుగురిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలింపు ఒకరి పరిస్థితి విషమంఆర్వీటి ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవరు అతివేగంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. విషయం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సివుందిన్నారు. గాయపడిన ఆటో డ్రైవర్ వెంకటసుబ్బయ్య, చెన్నమ్మ కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కొరకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగూర్ వల్లి తో పాటు మరో వ్యక్తిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ప్రైవేటు బస్సు డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.

## అధికారం కోసం ఎన్నికల ముందు మాయమాటలు

### హామీల అమలులో కూటమి సర్కారు వైఫల్యం

### వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ధ్వజం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ అని, మాయమాటలతో ఆయన ఎప్పుడూ ప్రజలను దగా చేస్తుంటారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీల పెంచనని చెప్పి ఆరు నెలల్లోనే ట్రూ అప్ పేరిట రెండుసార్లు ప్రజలపై రూ.15,485.36 కోట్ల విద్యుత్ భారం మోపారని మండిపడ్డారు. ఆయన ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ విద్యుత్ చార్జీలు పెంపు వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి తన మార్కు నయ వంచన చేస్తున్నారాన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ చంద్రబాబు చెప్పిన షూరిటీ ఏమైదన్ని పేదలపై విద్యుత్ నిత్యవసర వస్తువుల ధరల బాదుడు మాత్రం గ్యారెంటీ అన్నారు. ఈ ఏడాది దీపావళికి రూ.6,072.86 కోట్ల భారం మోపగా తాజాగా పెంచిన చార్జీలతో జనవరి నెల నుంచి యూనిట్ కు రూ.2.19 పైసలు అదనంగా వినియోగదారులు చెల్లించాల్సి వస్తుందన్నారు. నమ్మించి మోసం చేస్తున్న ఈ సర్కారు పై ప్రజలను చైతన్య పరిచి పోరాటం చేస్తామన్నారు.

ప్రజలకు శాపంగా విద్యుత్ ఒప్పందాలు

2014బి19 మధ్యకాలంలో అధికారంలో ఉండగా అవసరం లేకపోయినా పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీ ఏ) లను అధిక ధరలకు చంద్రబాబు ఒప్పందం కుదుర్చుకున్నారని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం 35పీపీ ఏలు చేసుకున్నారన్నారు . అలాగే 3,494 విండ్ పవర్ కోసం 133 పిపీ ఏలు చేసుకున్నారన్నారు. అందులో 3494 మెగావాట్లు విండ్ పవర్ పీపీ ఏలకు సంబంధించి యూనిట్ ధర రూ.4.84 అదే సెకీ తో వైయస్సార్ సీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ధర రూ.2.49 అంటే చంద్రబాబు ఒప్పందాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొ యూనిట్ కు అదనంగా కట్టాల్సిన మొత్తం రూ.2.35 అన్నారు. అలాగే సార విద్యుత్ ఒప్పందాల్లో చంద్రబాబు ప్రభుత్వం 2400 మెగావాట్ల కోసం చేసుకున్న ఒప్పందం సాధారణ ధర రూ. 5.90 కాగా వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో కేవలం రూ. 2.49 అన్నారు. అంటే చంద్రబాబు హయాంలో కొన్నా రూ.3.41 తక్కువ అవుతుందని చెప్పారు. బాబు నిర్వాకం తో ఏటా రూ.1500 కోట్ల భారం పడుతుందన్నారు. ఈ లెక్కన 25 ఏళ్ల కు అది ఏకంగా రూ.37,500 కోట్ల అవుతుందన్నారు. అంటే విండ్, సోలార్ పవర్ ఒప్పందాల వల్ల 25 ఏళ్లలో ఏకంగా రూ.87,500 కోట్ల సంపద ఆవిరవుతుందని చెప్పారు. డిస్కంలను అప్పుల్లోకి నెట్టీన ఘనత చంద్రబాబుదేనని 2014 నాటికి రూ.29 వేల కోట్లు అప్పులు బకాయిలు ఉండగా ఆయన దిగిపోయే నాటికి (2019) ఏకంగా రూ.86 వేల కోట్లకు ఎగబాకాయన్నారు. దాదాపుగా 23.88 శాతం వార్షిక అప్పు పెరుగుదలతో చంద్రబాబు హయాంలో డిస్కంల పరిస్థితి దయనీయంగా ఉండేదిన్నారు.ఆ డిస్కంలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.47,800 కోట్లు అందించిందన్నారు.

## అనంత" జిల్లాలో నైపుణ్యాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేయండి

### - కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రి జయంత్ చౌదరికి ఎంపీ అంబికా విజ్ఞప్తి

ప్రజాభూమి, అనంతపురము



జిల్లాలో నైపుణ్యాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని, అనేక మంది నిరుద్యోగులకు ఈ సంస్థల ద్వారా ఉపాధి కల్పించాలనిఅనంతపురం పార్ల మెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఢిల్లీలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన ఎంపీ ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో సూర్యరశ్మిని ఉపయోగించుకొని స్వచ్ఛమైన ఇంధన పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఉపయోగించుకోవాలని, వాటికి కావాల్సిన నైపుణ్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలని మంత్రిని ఎంపీ కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో శిక్షణ అభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు ఎక్కువ శాతం అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## "భగీరథ" ప్రయత్నం విజయవంతం

### -ఐ.ఆర్.ఎస్. అధికారి డా.జెల్ది విద్యాధర్

ప్రజాభూమి, అనంతపురము




ప్రముఖ నవలాకారులు, సీనియర్ సినీ పాత్రికేయులు భగీరథ రాసిన శ్రీకృష్ణదేవరాయల ప్రేమకథ "నాగలాదేవి" నవలతో గొప్ప విజయం సాధించారని తెలంగాణ రాష్ట్ర జి.యస్.టి. కమీషనర్ , ప్రముఖకవి డా.జెల్ది విద్యాధర్ ప్రశంసించారు. శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ధర్మవరంలో ఏర్పాటు చేసిన "ధర్మవరం కవితోత్సవం-నాగలాదేవి నవల పరిచయ సభ"లో డా.జెల్ది విద్యాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. నాగలాదేవి ఒక వేశ్య కూతురని తెలిసినా కృష్ణదేవరాయలు ప్రేమించి పెళ్లి చేసుకున్న గొప్ప చారిత్రకాంశాన్ని భగీరథ అద్భుత నవలగా శిల్పీకరించడం తెలుగు సాహిత్యానికే మకుటాయమానమని కొనియాడారు. ఇంతవరకు ఇలాంటి క్లాసిక్ నవలను చూడలేదన్నారు. ఎన్నో ఏళ్ళు తీవ్రంగా శ్రమించి భగీరథ నాగలాదేవి నవలను రాశారని ఆంధ్రప్రభ ఎడిటర్ వై.యస్.ఆర్. శర్మ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎవరికీ తెలియని సాహిత్య అంశాలెన్నో ఈ నవలలో రచయిత దృశ్యమానం చేయడం అభినందనీయమని డా.బిక్కి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దేవన్న, డా.యశోదా దేవి, జాబిలి చాంద్ బాషా, తరిమెల అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత భగీరథను, నూరుగురు కవులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నాగలాదేవి నవలను ఎందుకు రాయాల్సి వచ్చిందో, చారిత్రక పరిశోధనను గురించి రచయిత భగీరథ కూలంకషంగా వివరించారు. నాగలాదేవి అనంతపురం రైతులను చూసి చలించి సహాయం చేసిన విషయాన్ని అనంతరాముడు గుర్తు చేశారు. ఈ కవితోత్సవంలో వందమంది కవులు తమ కవితలు వినిపించారు.

## బ్యూటిషన్‌లో శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బ్యూటిషన్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ బాబు తెలిపారు. కోర్సులు అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కళాశాలలో ఇందుకు సంబంధించి అడ్మిషన్లు, రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల రెండో వారంలో తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో లేదా 9704778737 నెంబర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## మాలధారులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని లేపాక్షి దుర్గాలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా దేవాలయంలో రామానందన్ తదితరులు మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రమానందన్ మాట్లాడుతూ, 42 రోజుల పాటు అయ్యప్ప దీక్షలో ఉన్న మాలధారులకు దాతల సహకారంతో అన్నదానం చేపట్టడం ఎంతో హర్షించదగ్గ విషయ మన్నారు. ఎంతో కఠోర దీక్షా సమయంలో భక్తులకు అన్నదానం నిర్వహించడం అయ్యప్ప స్వామిని పూజించినట్లేనని పేర్కొన్నారు. అనంతరం రామానందన్ భోజన పదార్థాలను మాలధారులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోల్లో అధిక లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు

### -రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి -సి ఐ శ్రీ హర్ష

ప్రజాభూమి, రాప్తాడు

ఆటోల్లో అధిక లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుని ఆటో యజమానులకు జరిమానాలు విధిస్తామని , వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వాహన చోదకులకు సీఐ శ్రీహర్ష సూచించారు . సోమవారం స్థానిక జాతీయ రహదారిపై వాహన చోదకులకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సిఐ శ్రీహర్ష అవగాహన కల్పించారు . అదే విధంగా ఆటోలో , ఇతర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకొని వెళ్తున్నారని దీని ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కువగా నష్టాలు జరుగుతున్నాయని సూచించారు అందువలన అనుమతులు ఉన్న వరకే ప్రయాణికులను తీసుకెళ్లాలని ఆటో చోదకులకు సూచించారు అధిక లోడుతో ప్రయాణం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదేవిధంగా జాతీయ రహదారి పక్కన ఉన్న హోటల్లో యజమానులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. దీనివలన ప్రమాదాలు , చోరీలు జరిగినప్పుడు గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .



## జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### -సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకుని ప్రశాంతంగా ఉండాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసులు, కోర్టు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీన హిందూపురం న్యాయస్థానాలలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పోలీసులు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న గుర్తించి ఇరు వర్గాలతో చర్చించి పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఒనగూరే ప్రయోజనాలను ఇరు వర్గాలకు తెలియజేయాలన్నారు. ఇప్పటికే నిర్దేశించిన లక్ష్యాల మేరకు పోలీసులు కేసుల పరిష్కారంలో చొరవ చూపాలని తెలిపారు. చిన్నపాటి తగాదాలు, రాజీ అయ్యే కేసులు ఉంటే ఇరువర్గాలను సామరస్యంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నగేష్, వివిధ స్టేషన్ల పోలీసులు, లోక్ అదాలత్ శారద, వివిధ న్యాయస్థానాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు, నాయకుడికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుంది

- అక్రమ కేసులు ఎదుర్కొనేందుకు లీగల్ టీం ఏర్పాటు
- హామీల అమలుకు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తాం
- వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



"ప్రతి కార్యకర్తకు, నాయకునికి పార్టీ అండగా ఉంటుంది.. అక్రమ కేసులకు భయపడే పనిలేదు.. పార్టీ పరంగా లీగల్ టీమ్ ను ఏర్పాటు చేశాము.. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక టీమ్ లు అక్రమ కేసులపై పోరాటం చేసి పార్టీకి అండగా ఉంటాయి" అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన వైఎస్సార్సీపీ ఐటీ సోషియల్ మీడియా నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, అధికారాన్ని ఉపయోగించుకుని బెదిరిస్తే ఎవరు బెదిరిపోరన్నారు. వైఎస్సార్సీపీ జిల్లా ఐటీవింగ్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అనంత వెంకటరామిరెడ్డి జిల్లా అధ్యక్షులు అయినప్పటి నుండి సోషియల్ మీడియా కార్యకర్తలపై నాయకులకు అండగా నిలబడ్డాడన్నారు. కచ్చితంగా ప్రభుత్వం చేసే అక్రమ కేసులపై మీ సహాయంతో పోరాటం చేస్తాం అన్నారు. పార్టీ కోసం మేమంతా ఎప్పుడు సిద్ధంగా ఉన్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా ఇలా బెదిరింపులకు దిగుతుందన్నారని ఆరోపించారు. రాయల సీమలో హైకోర్టును, లా యూనివర్సిటీని, కొప్పర్తి సెజ్‌ని తరలించాలని చూస్తున్నారన్నారు. రాయలసీమకి అన్యాయం చేస్తే కచ్చితంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చామలూరు రాజగోపాల్, శ్రావణ్ రెడ్డి, రాకేష్, సాయి, శరన్, పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల తరబడి ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం

### - 10 లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణం

### -హర్షం వ్యక్తం చేసిన బొమ్మపర్తి , గొంది రెడ్డిపల్లి ప్రజలు , రైతులు

ప్రజాభూమి, రాప్తాడు



గత కొన్ని సంవత్సరాలుగా బొమ్మపర్తి నుండి గొందిరెడ్డిపల్లి కి వెళ్లే మట్టి రోడ్డు అపరిష్కృతంగా ఉండడంతో ఆ గ్రామాల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను తెలుసుకున్న తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి వెంటనే 10 లక్షల నిధులతో మట్టి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు . ఈ సందర్భంగా అధికారులు , తెదేపా నాయకులు భూ పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు అనంతరం బొమ్మపర్తి ,గొంది రెడ్డిపల్లి ప్రజలు , రైతులు మాట్లాడుతూ పొలాలకు ఈ మార్గాల గుండా వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారమని గత ప్రభుత్వంలో రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు నాయకులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని తెదేపా ప్రభుత్వం ఈ రోడ్డు సమస్యకు పరిష్కారం చూపినందుకు తెదేపా ప్రభుత్వానికి ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ,మండల కన్వీనర్ పంపుకొండప్ప, బొమ్మపర్తి రాజశేఖర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,తిరుపతి రెడ్డి ,ఫీల్డ్ అసిస్టెంట్ సీనా ,కొత్తపల్లి మోహన్ రెడ్డి, తదితర తెదేపా నాయకులు ,కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## బుధవారం ముదిగుబ్బలో గ్రీవెన్స్ డే

ప్రజాభూమి, ముదిగుబ్బ

ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీవెన్స్ కు అన్ని శాఖల ముఖ్య అధికారులు రానున్నారని ప్రజలు తమ సమస్యలు తెలిపి రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అన్ని రకాల వర్గాల వారి, అన్ని సమస్యలు పరిష్కారానికి ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని సమస్యలన్నీ ఏకకాలంలో నమోదు చేసుకుని త్వరితగతిన పరిష్కారానికి ఉద్దేశించిన ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు.

## ఎయిడ్స్ పై డిగ్రీ కళాశాలలో అవగాహన




ప్రజాభూమి, ముదిగుబ్బ

ఆర్డీటి సంస్థ స్థానిక ఎస్డిఆర్ఆర్ కళాశాలలో సోమవారం విద్యార్థిని, విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పర్వీన్, ముదిగుబ్బ ఎస్ఐ ఇషాక్ బాషా, ఎన్ఎస్ఎస్ యూనిట్ సురేష్ లు ఎయిడ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామాల్లోని ప్రజలకు విద్యార్థులు సైతం తెలియపరచాలనివారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున రెడ్డి, ఆర్డిటి ఎటిఎం కృష్ణ, ఎస్టిఎల్ కావేరీ తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా చేయించుకోండి

ప్రజా భూమి ,లేపాక్షి:

మండలంలోని రైతులు ప్రస్తుత రవి సీజన్లో వేసిన పంటలకు వెంటనే పంటల బీమాను చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీలత సూచించారు. 2024 -25 రబీ సీజన్లో వేసిన పంటలకు బీమా నమోదు కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈనెల 15వ తేదీ లోపున టమోటో, వేరుశనగ పంటల బీమాను చెల్లించాలన్నారు. అదేవిధంగా ఈనెల 31వ తేదీ లోపున వరి పంటకు భీమా చెల్లించాలన్నారు. ఎకరా వరికి బీమా మొత్తం 630 రూపాయలు, వేరుశనగకు 480 రూపాయలు, ఎకరా టమాటో కు 1600 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. బ్యాంకుల్లో పంట రుణాలను పొందిన రైతులు బ్యాంకుల ద్వారానే ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుందన్నారు. బ్యాంకుల్లో రుణాలను పొందని రైతులు సర్వీస్ సెంటర్ ల ద్వారా ప్రీమియంను చెల్లించుకోవచ్చు అన్నారు. పంటల బీమా ప్రీమియమును నేరుగా చెల్లించే రైతులు పోస్ట్ ఆఫీస్ లో, మీసేవ కేంద్రాలకు సంబంధిత రైతుల ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పంటల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నెంబర్ను తీసుకువెళ్లి చేయించుకోవాలి అన్నారు. లేకపోతే రైతులు నేరుగా ఎన్ సి ఐ పి పోర్టల్ ద్వారా పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో అకాల వర్షాలు, వడగండ్ల వానలు, తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని రైతులు తాము వేసిన పంటలకు తప్పనిసరిగా పంటల బీమా ప్రీమియం కట్టుకోవాలని మండల వ్యవసాయాధికారిస్తున్నత రైతులకు సూచించారు.

## ప్రారంభం కాని కొత్త కార్డుల మంజూరు ప్రక్రియ

### -అందని మార్గదర్శకాలు -సచివాలయాల చుట్టూ దరఖాసుదారులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్




కూటమి ప్రభుత్వం కొలువు దీరిన ఆరు నెలలకు అర్హులైన వారికి నూతన కార్డుల పంపిణీ ప్రక్రియను డిసెంబర్ 2 నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు గత కొన్ని రోజులుగా చెబుతూ వచ్చారు. ఈ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు ఆయా సచివాలయాలకు దరఖాస్తులకు సంబంధించి మార్గదర్శకాలు అందలేదు. దీంతో రేషన్ కార్డు లేని వారు దరఖాస్తులు చేసుకోవడానికి సచివాలయాలకు వెళ్లి నిరాశతో వెను తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అర్హులైన వారికి ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డుల మంజూరు కోసం సోమవారం నుంచి దరఖాస్తులను తీసుకుని, సంక్రాంతికి కానుకగా నూతన కార్డులు అందించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. దీంతో పాటు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో చేర్పులు మార్పులకు, అవకాశం కల్పించింది. రేషన్ కార్డుల దరఖాస్తు తో పాటు కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించాల్సి ఉంది. వీటికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఆయా కార్యాలయాలతో పాటు సచివాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాల్సి ఉన్నప్పటికీ నేటికీ మార్గదర్శకాలు విడుదల కాలేదు. గత ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ఉమ్మడి జిల్లాలో ఎంతో మంది వాటికోసం ఎదురు చూస్తున్నారు. కొత్తగా వివాహమైన వారు, కార్డులలో తొలగింపులు, చేర్పులు చేయాల్సిన వారు వేల సంఖ్యలో ఉన్నారు. ఇటువంటి వారందరూ దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే సోమవారం నుంచి అందుబాటులోకి రావాల్సిన సర్వర్ అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు తీసుకొని త్వర తగిన పరిశీలన చేసి అర్హులకు సంక్రాంతి కానుకగా రేషన్ కార్డులను ప్రభుత్వం అందించడానికి అవసరమైన చర్యలను చేపట్టింది. అయితే దీనికి సంబంధించి సర్వర్ ఇప్పటి వరకు అందుబాటులో రాకపోవడంతో అర్హులైన వారు దరఖాస్తులు తీసుకొని సచివాలయాలకు వెళ్లారు. సచివాలయంలో ఇంకా మార్గదర్శకాలు రాలేదని సచివాలయ సిబ్బంది వారికి చెప్పడంతో వారు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్తున్నారు. నూతన రేషన్ కార్డు, చేర్పులు, మార్పుల ప్రక్రియ మొత్తం సచివాలయాల్లోనే జరుగుతుందని అక్కడే దరఖాస్తులను చేసుకోవాలని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇలా దరఖాసుదారులు సచివాలయం, తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నూతన రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తిగా సాగలేదు. కనీసం కార్డుల్లో చేర్పులు, మార్పులు చేసుకోవడానికి సైతం అవకాశం కలిపించలేదు. దీంతో ఎంతోమంది రేషన్ అందగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంట్లో తల్లిదండ్రుల పేరులో రేషన్ కార్డు ఉండి, ఆ కార్డులో ఉన్న ఆడబిడ్డలకు ఉద్యోగం రావడంతో వారి తల్లిదండ్రులకు అందే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రభుత్వ ఉద్యోగం ఉందన్న కారణంతో అందించేవారు కాదు. ఆ ఉద్యోగినిలు వివాహం చేసుకొని అత్తారింటికి వెళ్లినప్పటికీ రేషన్ కార్డుల్లో వారి పేర్లు ఉన్నాయన్న కారణంతో నేటికీ వారికి సంక్షేమ పథకాలు అందడం లేదు. వీటితోపాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేసిన వారి తల్లిదండ్రులు కూడా గతంలో పింఛను ఇతర సంక్షేమ పథకాలకు అనర్హులను చేశారు. దీంతో వారు వాటికి నోచుకోక దూరం అయ్యారు. అటువంటి వారందరికీ కొత్తగా అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో, దరఖాస్తులు చేసుకునేందుకు సచివాలయాలకు వెళితే వారికి నిరాశే మిగిలింది. సర్వర్ అందుబాటులోకి రాకపోయినప్పటికీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులను తీసుకుని, పరిశీలన చేసి అధికారులు సిద్ధంగా పెట్టుకుంటే సర్వర్ అందుబాటులోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి రేషన్ కార్డు తో పాటు సామాజిక పింఛన్లు సైతం అందించడానికి అవకాశాలు ఉన్నాయి.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677